# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్థన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

SCAN ME

తెలంగాణ | సోమవారం, 18 - డిసెంబర్- 2023 | సంపుటి : 16 | సంచిక : 165 | పేజీలు 06 | వెల : 6/-


## తెలంగాణలో పలువురు ఐపీఎస్‌లు బదిలీ



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :** తెలంగాణలో ఇప్పటికే పలువురు ఐఏఎస్ లను బదిలీ చేసిన ప్రభుత్వం కొద్ది గంటల్లోనే పలువురు ఐపీఎస్ లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. హైదరాబాద్ ట్రాఫిక్ అదనపు సీపీగా విశ్వప్రసాద్, సిట్, క్రైమ్ జాయింట్ సీపీగా ఏవీ రంగనాథ్, హైదరాబాద్ పశ్చిమ మండలం డీసీపీగా ఎస్. ఎం.విజయ్ కుమార్, స్పెషల్ బ్రాంచ్ డీసీపీగా జోయల్ డేవిస్, హైదరాబాద్ ఉత్తర మండలం డీసీపీగా రోహిణి ప్రియదర్శిని, సీసీఎస్ డీసీపీగా ఎన్. శ్వేత, హైదరాబాద్ ట్రాఫిక్-1 డీసీపీగా ఎస్.సుబ్బరాయుడు, టాస్క్‌ఫోర్స్ డీసీపీగా ఉన్న నితికపంత్, సీసీఎస్లో జాయింట్ సీపీగా ఉన్న గజరావ్ భూపాల్, ఉత్తర మండల డీసీపీగా ఉన్న చందనా దీప్తిని డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. వీరితో పాటు మరో ఐదుగురు నాన్ కేడర్ ఎస్పీలను బదిలీ చేస్తూ హెూం శాఖ నోట్ విడుదల చేసింది.

# మేడిగడ్డపై పూర్తి వివరాలివ్వండి

- అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం
- పథకాల అమలు వేగవంతం
- వరుస సమీక్షలు.. సమాలోచనలు
- ఆయా రంగాల్లో నిష్ణాతులతో భేటీలు
- పాత సర్కారు భాగోతాలపై ప్రత్యేక నజర్
- రైతుబంధుకు సీలింగ్?
- ఆ నిధులు ఆరు గ్యారెంటీలకు మళ్లింపు



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ సర్కారు పాలనలో దూకుడు పెంచింది. ప్రమాణ స్వీకారం చేసిన రెండో రోజు నుంచే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని ప్రకటించి, అమల్లోకి తెచ్చిన విషయం తెలిసిందే. దానితో పాటే రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితిని రూ.10 లక్షలకూ పెంచుతూ ఉత్తర్వులు ఇచ్చారు. తాజాగా ఆరు గ్యారెంటీలు అమలుతో పాటు పరిపాలనపైనా ప్రత్యేక దృష్టి పెట్టేందుకు సర్కారు సిద్ధమైంది. విభాగాల వారీగా గత ప్రభుత్వ నిర్వాకాలపై శ్వేతపత్రాలు ప్రకటించాలని తొలి మంత్రివర్గ భేటీలోనే నిర్ణయించిన విషయం తెలిసిందే. దీనికోసం సమీక్షల పేరుతో అధికారులకు ఎక్కడికక్కడ ఆదేశాలు జారీ చేస్తున్నారు. మరోవైపు ఆయా రంగాల్లో నిష్ణాతులైన వారితో సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక భేటీలు ఏర్పాటు చేస్తున్నారు. ఆయా శాఖల మంత్రులు, అధికారులతో పాటు తాను కూడా స్వయంగా ఆ సమావేశాలకు హాజరవుతున్నారు . ఆదివారం రిజర్వుబ్యాంకు గవర్నర్ రఘురామ రాజన్‌తో భేటీ కూడా అందులో భాగమే. త్వరలోనే మరికొన్ని రంగాలకు చెందిన నిష్ణాతులతో భేటీ కానున్నారు. కొత్త సర్కారు తొలి శాసనసభా సమావేశాలు కూడా దూకుడుగానే ప్రారంభ మయ్యాయి. శనివారం ప్రతిపక్షం, అధికారపక్షం మధ్య తీవ్రస్థాయిలో మాటల యుద్ధం జరిగింది. తిరిగి ఈనెల 20 నుంచి మళ్లీ ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల్లో ఇదే దూకుడు కొనసాగిం చాలని సీఎం రేవంత్‌రెడ్డి భావిస్తున్నారు. దానికోసం విషయ పరిజ్ఞానం ఉండి, మెరుగ్గా, దూకుడుగా, ప్రతిపక్షాన్ని ఇరుకున పెట్టి మాట్లాడగలిగిన ఎమ్మెల్యే లకు ప్రత్యేక క్లాసులు చెప్పించి, మెరుగులు దిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అసెంబ్లీలో ముఖ్యమంత్రిగా తాను తక్కువ మాట్లాడుతూ, మంత్రులు, ఎమ్మెల్యేల తోనే ప్రతిపక్షంపై ఎదురుదాడి చేయించాలనేది రాజకీయ వ్యూహాంగా ఉంది. పరిపాలనను వేగవంతం చేయండం కోసం ఇప్పటికే సొంత టీంను ఏర్పాటు చేసుకొనే పనిలో సీఎం రేవంత్‌రెడ్డి బిజీగా ఉన్నారు. దానిలో భాగంగానే భారీగా ఐఏఎస్, ఐపీఎస్‌ల బదిలీలు జరుగుతున్నాయి. కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల సమయంలో జరిపిన బదిలీలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. సదరు అధికారులు నిష్పక్షపాతంగా ఉండటం వల్లే కేంద్ర ఎన్నికల సంఘం వారిని కీలక పోస్టుల్లో నియమించిందని భావిస్తున్న రేవంత్‌రెడ్డి, తన టీంలో వారికి తొలి ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇప్పటి వరకు నాన్ ఫోకల్ కేడర్‌లో ఉన్న ఐఏఎస్, ఐపీఎస్‌లకు అవకాశాలు కల్పించాలని భావిస్తున్నారు. దానిలో భాగంగానే విద్యుత్ సంస్థలకు ఐఏఎస్‌లను సీఎమ్‌డీలుగా నియమిస్తున్నారు. ఇప్పటి వరకు ఈ పోస్టుల్లో రిటైర్డ్ ఉద్యోగులతోనే బీఆర్ఎస్ ప్రభుత్వం నడిపించిన విషయం తెలిసిందే. అలాగే ఇతర శాఖల్లో విభాగాధికారులుగా

మిగతా 6లో..

## వైద్య సేవలు పడకేయడంతో "రెఫరల్ ఆసుపత్రిగా" మారిన

# భువనగిరి ఏరియా ఆసుపత్రి

హైదరాబాదులో ప్రైవేట్ వైద్యం భువనగిరిలో ప్రభుత్వ వైద్యం ఇది డాక్టర్‌ల అప్ అండ్ డౌన్

జిల్లా కేంద్రంలో 200 పడకల ఆసుపత్రికి బదులు కొనసాగుతున్న వంద పడకల ఆసుపత్రి ఎప్పుడు అప్ గ్రేడ్ అవును!

15 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన ఆపరేషన్ థియేటర్ లో నామమాత్రపు ఆపరేషన్లు..

అత్యాధునిక సౌకర్యాలతో సర్జికల్ ఆపరేషన్ థియేటర్ ఏర్పాటు చేయాలి

ఐసియు యూనిట్ లేకపోవడంతో బూజు పడుతున్న ఖరీదైన వెంటిలేటర్లు

12 మంది సివిల్ సర్జన్‌లు, మత్తు డాక్టరు స్థానికంగా ఉండాలి

పర్యవేక్షించే ఆసుపత్రి సూపరింటెండెంట్, ఆర్ఎంఓలు హైదరాబాదులో భువనగిరిలో ఉత్సవ విగ్రహాలు..




**టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో గత 15 సంవత్సరాల క్రితం ఏర్పాటుచేసిన ఎలిమినేటి మాధవరెడ్డి ఏరియా ఆసుపత్రిలో డాక్టర్లు నిత్యం అప్ అండ్ డౌన్ చేయడంతో వైద్యం పడేకేస్తుంన్నది. ప్రశ్నించే ప్రభుత్వ ఉన్నత అధికారులు, ప్రజాప్రతినిధులు లేక ఇష్టానుసారంగా ప్రైవేటు వ్యక్తుల ప్రోత్సాహంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆరోపణలు కోల్లాలు. ప్రైవేట్ వైద్యం ఖరీదౌతున్నాయి సందర్భాలలో యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని మారుమూల ప్రాంతాల అణగారిన వర్గాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని భావనతో 5 నవంబర్ 1999లో నాటి తెలుగుదేశం ప్రభుత్వంలో ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్న ఎలిమినేటి మాధవరెడ్డి, బాలయోగిల చోరవతో వంద పడకల ఆసుపత్రిని అట్టహాసంగా ప్రారంభించారు. వరంగల్ జాతీయ రహదారిపై ప్రమాదాలు చోటు చేసుకుంటే హైదరాబాద్ వరకు మెరుగైన ఆసుపత్రిలో లేకపోవడంతో క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించే ప్రభుత్వ ఆసుపత్రులు లేనందున ఆ రోజుల్లో స్వర్గీయ ఎలిమినేటి మాధవరెడ్డి వంద పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయడం విశేషం. భువనగిరి ఆసుపత్రి హైదరాబాద్ కు కూత పెట్టు దూరంలో ఉండటంతో ఈ ఆస్పత్రిలో పనిచేసే సూపరింటెండెంట్, ఆర్ ఏం ఓ లతో పాటు డాక్టర్లు, ఆరోగ్య సిబ్బంది స్థానికంగా ఉండి రోగులకు ఆరోగ్య సేవలు అందించకుండా భువనగిరిలో ఉద్యోగం.. హైదరాబాదులో ప్రైవేటు వైద్యం అన్న చందాన వారి వైద్య సేవలు కొనసాగుతున్న చర్యలు చేపట్టాలసిన ఆస్పత్రి అడ్వైజరి కమిటీ చైర్మన్, యాదాద్రి భువనగిరి జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి మొక్కుబడి ఆసుపత్రిలో సమావేశాలు నిర్వహిస్తున్నారే తప్ప ఆస్పత్రి సిబ్బంది సమయపాలన పాటించి స్థానికంగా ఉంటూ రోగులకు వైద్య సేవలు అందిస్తున్నారా అన్న విషయంపై ఏనాడు అరా తీసి చర్యలు చేపట్టక పోవడంతో ప్రభుత్వ వైద్యంలో ప్రైవేటు వ్యక్తుల వైద్యం చోటు చేసుకోవడంతో వైద్య సేవలు కలుషితమవుతున్నాయని రోగులు ఆరోపిస్తున్నారు. అంతేగాక నేటి ఆధునిక యుగంలో వైద్య పరిజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందుతున్న తరుణాన భువనగిరి ఏరియా ఆసుపత్రిలో 15 సంవత్సరాల క్రితం నాటి పాతపరిజ్ఞానంతో ఏర్పాటు చేసిన ఆపరేషన్ థియేటర్ లోనే కొన్ని ఆపరేషన్లు జరుగుతున్నాయి తప్ప 90 శాతం రోగులకు హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికో, ఉస్మానియా ఆస్పత్రికో ఆపరేషన్లు నిర్వహించుకునేందుకు డాక్టర్లు రెఫర్ చేస్తుంటారు. అందుకే భువనగిరి ఏరియా ఆసుపత్రికి రెఫెరల్ ఆసుపత్రిగా పేరుగాంచింది.అన్ని రకాల ఆపరేషన్లు నిర్వహించేందుకు అత్యాధునిక సాంకేతిక



మిగతా 6లో..

# లిబియాలో జలసమాధి

నౌక మునిగి 61 మంది వలస కూలీల మృతి

చనిపోయిన వారిలో అత్యధికులు మహిళలు, పిల్లలే



**ట్రిపోలి:** లిబియాలో పడవ ప్రమాదంలో మహిళలు, పిల్లలతో సహా 61 మంది చనిపోయారు. మొత్తం 86 మందితో వెళ్తున్న ఓడ బలమైన అలల తాకిడికి బోల్తా పడింది. వీరిలో 25 మందిని రెస్క్యూ టీమ్స్ సురక్షితంగా బయటికి తీసుకొచ్చాయి. మిగతా వారు బతికి ఉండే అవకాశం లేదని అధికారులు తెలిపారు. ఆదివారం ఉదయం లిబియా తీరంలో ఈ ఘోర దుర్ఘటన చోటుచేసుకుంది. నైజీరియా, గాంబియా తదితర ఆఫ్రికా దేశాలకు చెందిన 86 మంది ఐరోపా దేశాలకు వలస వెళ్లేందుకు లిబియా నుంచి పడవలో

మిగతా 6లో..

## నాగ్‌పూర్ ఫ్యాక్టరీలో

# భారీ పేలుడు

ఆరుగురు మహిళలు సహా తొమ్మిదిమంది సజీవ దహనం..

మరో ముగ్గురి పరిస్థితి విషమం

**నాగ్‌పూర్ :** మహారాష్ట్రలోని నాగ్‌పూర్ జిల్లాలో పేలుడు పదార్థాల తయారీ కేంద్రంలో జరిగిన అగ్ని ప్రమాదంలో ఆరుగురు మహిళలతో సహా తొమ్మిది మంది కార్మికులు సజీవ దహనమయ్యారు. చక్‌డోహ్ గ్రామంలో ఉన్న సోలార్ ఇండస్ట్రీస్ ఇండియా లిమిటెడ్ బిల్డింగ్ నంబర్ హెచ్ఆర్-సిపిసిహెచ్-2 (మిక్సింగ్, మెల్టింగ్, కాస్టింగ్)లో ఆదివారం ఉదయం తొమ్మిది గంటల సమయంలో ఒక్కసారిగా పేలుడు సంభవించిందని ఆ సంస్థ సీనియర్ జనరల్ మేనేజర్ ఆశీష్ శ్రీవాస్తవ ఒక ప్రకటనలో తెలిపారు. బొగ్గు గనుల్లో ఉపయోగించే బూస్టర్లను ఉత్పత్తి చేసే భవనంలో ఈ సంఘటన జరిగిందని, తొమ్మిది మంది అక్కడికక్కడే మరణించారని పేర్కొన్నారు. గాయపడిన కార్మికులను ఆస్పత్రికి తరలించినట్టు తెలిపారు. యువరాజ్ చారోడ్, ఒమేశ్వర్ మచ్చిర్కే, మితా ఉయికే, ఆర్తి సహారే, శ్వేతాలి మార్బాటే, పుష్పా మనాపురే, భాగ్యశ్రీ లోనారే, రుమితా ఉయికే, మౌసం పాట్లేగా మరణించినట్టు అధికారులు ప్రకటించారు. ప్రమాద సమయంలో మొత్తం 12 మంది కార్మికులు ఉన్నట్టు పోలీసులు చెబుతున్నారు. గాయపడిన మరో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్టు సమాచారం. ఈ కంపెనీలో సాయుధ బలగాల కోసం డ్రోన్లు, పేలుడు పదార్థాలను తయారు చేస్తారు. మృతుల కుటుంబాలకు

మిగతా 6లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
18-12-2023
2

## బి ఆర్ ఎస్ జిల్లా ఇంఛార్జీని పరమర్శించిన హరీష్ రావు



టైమ్స్ ఆఫ్ వార్త నిజాంపేట మెదక్

మెదక్ జిల్లా నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో బిఆర్ఎస్ జిల్లా ఇంచార్జి కంటరెడ్డి తిరుపతిరెడ్డి, సోదరుడు శ్రీనివాసరెడ్డి అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రివర్యులు హరీష్ రావు, గాలి అనిల్ కుమార్, దేవేందర్ రెడ్డి లు తిరుపతి రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర సమయంలో ప్లేట్లెట్స్ దానం చేసిన వెన్నెల నితీష్



టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి జిల్లా ప్రతినిధి

ఎదుటివాళ్ల మొహంలో చిరునవ్వు చూస్తే చాలు!ఆపదలో ఉన్న అభాగ్యులకు అంకితమయ్యారు. వాళ్ళే కామారెడ్డి జిల్లా సేవా సమితి రక్తదాతలు నేడు కామారెడ్డి లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ డెంగ్యూ వ్యాధితో చికిత్స పొందుతున్న శిరీష అనే మహిళకు అత్యవసర చికిత్స నిమిత్తం కొరకై ఓ పాజిటివ్ ప్లేట్లెట్స్ అవసరం అని పేషెంట్ కుటుంబ సభ్యులు డోనర్ కోసం వెతుకుతూ జిల్లా రక్తదాతల సేవా సమితి వారిని సంప్రదించారు. నిజామాబాద్ పట్టణానికి చెందిన వెన్నెల నితీష్ వెంటనే స్పందించి ప్లేట్లెట్స్ అందజేశారు.అత్యవసర సమయంలో స్పందించి ప్లేట్లెట్స్ దానం చేసిన నితీష్ సేవా సమితి నిర్వాహకులు బోనగిరి శివకుమార్, ముదాం శ్రీధర్ పటేల్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, కొత్త నరేష్ పేషెంట్ బంధువులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆల్ మార్షల్ ఆర్ట్స్ సెల్ఫ్ డిఫెన్స్

టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్





గ్రాండ్ మాస్టర్ కామిండ్ల రాజయ్య బ్లాక్ బెల్ట్ ఏడవ డాన్ ఆధ్వర్యంలో బెల్ట్ టెస్ట్ నిర్వహించారు. 8 గ్రామాల నుండి వారు 250 మంది విద్యార్థులకు పెద్ద మల్లారెడ్డి లో మాస్టర్ కోడూరి సాయినాథ్ గౌడ్ బెల్ట్ ఎగ్జామ్ నిర్వహిస్తున్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ బ్లాక్ బెల్ట్ మాస్టర్ 30 మంది పాల్గొన్నారు..

## అయ్యప్ప భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం

**లిపపీ తెలంగాణ రాష్ట్ర పిఆర్ఓ**

**కర్క సిద్దులి....**



టైమ్స్ ఆఫ్ వార్త ౧- బాన్సువాడ:

కేరళ రాష్ట్రంలో ప్రతి ఏటా నిర్వహించే మాదిరిగా ఈసారి కూడా అయ్యప్ప భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలంగాణ రాష్ట్ర పిఆర్ఓ కర్క సిద్దు స్వామి తెలిపారు. కేరళ రాష్ట్రంలో ప్రతి ఏటా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమం గత 14 సంవత్సరాలుగా కొనసాగుతుందన్నారు. అయ్యప్ప మాలధారణ స్వాములతో పాటు భక్తులకు మహా అన్న ప్రసాదం అందజేస్తామని ఆయన వివరించారు. ఎరిమేలి, పలని, చెంగోట్టాయి, నారాయణ తో పాటు ఆయా ప్రాంతాలలో దూర ప్రాంతాల నుంచి ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే అయ్యప్ప స్వాములకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు వివరించారు. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు అయ్యప్ప స్వామి కరుణాకటాక్షాలు అందరిపై ఉండాలని భగవంతుని ప్రార్థిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీఏపీ నేషనల్ అధ్యక్షుడు అయ్యప్ప దాస్, కార్యదర్శి సిరిసేటి రాజేష్ గౌడ్, కోశాధికారి రాజు స్వామి, తెలంగాణ రాష్ట్ర పిఆర్ఓ కరక సిద్దు, తమిళనాడు కార్యదర్శి అనిష్, ఆంధ్రప్రదేశ్ వాలంటరీ కమాండర్ రాంప్రసాద్, ఇరుప రాజు, వడివేలు, దయానంద్, మనీ, ఏపీ సభ్యులు వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# దేశ విద్యారంగ పరిరక్షణకు జనవరి 12న ఛలో పార్లమెంట్

**- విపి సాను, ఎస్ఎఫ్ఐ అఖిలభారత అధ్యక్షులు**

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం



దేశ విద్యారంగ పరిరక్షణకు జనవరి 12న ఛలో పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ అఖిలభారత అధ్యక్షులువిపి సాను వెల్లడించారు. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశాలు డిసెంబర్ 17,18 తేదీల్లో రెండు రోజులు పాటు ఖమ్మం సుందరయ్య భవన్లో ఏర్పాటు చేశారు. ఈ సమావేశాలకు ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ అఖిలభారత అధ్యక్షులు విపి సాను, వివిధ జిల్లాల నుండి రాష్ట్ర కమిటీ సభ్యులు ఈ సమావేశాలకు హాజరయ్యారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి అధ్యక్షతన జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశాల ప్రారంభ సభలో విపి సాను మాట్లాడుతూ దేశంలో విద్యారంగ పరిరక్షణకు, విద్యారంగాన్ని కాపాడాలని, నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని, అందరికీ చదువు,అందరికీ ఉపాధి కల్పించాలని, జాతీయస్థాయి మెడికల్ ఎంట్రన్స్ టెస్ట్ నీట్ రద్దు చేయాలని జనవరి 12న దేశవ్యాప్తంగా 16 విద్యార్థి సంఘాలను కలుపుకొని ఛలో పార్లమెంట్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. పసి వయస్సులోనే విద్యార్థుల పాఠ్య పుస్తకాల్లో మతోన్మాద భావాజాలాన్ని జొప్పిస్తూ విద్యారంగాన్ని కాషాయీకరిస్తున్నారనీ అన్నారు. విద్యార్థుల పాఠ్యపుస్తకాల్లో జాతీయ ఉద్యమ నాయకుల చరిత్రను తొలగించి, జాతీయోద్యమంతో సంబంధం లేని హెగ్డే వార్, విడి సావర్కర్ల చరిత్రను పొందుపరుస్తున్నారని, జ్యోతిష్యం,వాస్తు వంటి అశాస్త్రీయ భావజాలాన్ని విద్యార్థుల మెదళ్ళలోకి ఎక్కిస్తూ మొద్దు బారుస్తున్నారని అన్నారు. ఎన్ ఎన్ టిఏ వంటి సంస్థలను రద్దు చేయాలని, జాతీయ స్థాయి పోటీ పరీక్షలను ఈ సంస్థ ద్వారా నిర్వహించడం ద్వారా విపరీత అధికార కేంద్రీకృతమై విద్యార్థులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. దేశంలోని కేంద్ర విశ్వవిద్యాలయాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కనీస నిధులు కేటాయించడం లేదని, నూతన జాతీయ విద్యా విధానంలో భాగంగా బడా, బహుళ జాతి కంపెనీల ప్రైవేటు యూనివర్సిటీలను ఆహ్వానిస్తూ ప్రభుత్వ యూనివర్సిటీలను నీరుగార్చే కుట్ర చేస్తున్నారని అన్నారు.నూతన ప్రభుత్వం విద్యార్థులు ఆకాంక్షలు నెరవేర్చాలి ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు రావాల్సిన పెండింగ్ స్కాలర్షిప్స్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు 7,800 కోట్ల రూపాయలు ఉన్నాయనీ, సంక్షేమ హాస్టళ్లకు డైట్ బిల్లులు సకాలంలో ఇవ్వాలని, రాష్ట్రంలో ప్రభుత్వ యూనివర్సిటీలకు సరిపడా నిధులు కేటాయించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. నూతన ప్రభుత్వం విద్యార్థుల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాలని కోరారు. గత ప్రభుత్వం మాదిరిగానే నియంతృత్వ పోకడలకు పోతే విద్యార్థులు సరైన రీతిలో స్పందించి తీరుతారని హెచ్చరించారు. ఈ సమావేశాలలో ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తుడుం ప్రవీణ్, సుధాకర్, కేంద్ర కమిటీ సభ్యురాలు మమత,రాష్ట్ర ఉపాధ్యక్షులు దామెర కిరణ్, శ్రీకాంత్ వర్మ, సంతోష్, శంకర్, రాష్ట్ర సహాయ కార్యదర్శులు వనం రాజు, బుర్ర వీరభద్రం, దాసరి ప్రశాంత్, అశోక్ రెడ్డి, ప్రశాంత్ ,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ టిపి వ్యవస్థాపక అధ్యక్షురాలు షర్మిల జన్మదిన వేడుకలు

**- వైయస్ఆర్ టీపి రాష్ట్ర అధికార ప్రతినిధి నీలం రమేష్**



టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి జిల్లా ప్రతినిధి

వైయస్సార్ తెలంగాణ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షురాలు వైయస్ షర్మిలారెడ్డి జన్మదిన సందర్భంగా హైదరాబాద్ లోని వై ఎస్ ఆర్ టీ పి కార్యాలయం లో వై ఎస్ షర్మిల జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. వైఎస్ఆర్ టీపి రాష్ట్ర అధికార ప్రతినిధి నీలం రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా కేక్ కట్ చేసి ఆమె జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి స్వీట్లు తిన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ టిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ సర్పంచ్



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

ఎమ్మెల్యేగా గెలుపొందిన వెంకటరమణారెడ్డిని, ఆదివారం పట్టణ మాజీ సర్పంచ్, బిజెపి నాయకుడు బండి రాములు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన గెలుపు కోసం అధికార పార్టీ నుండి బిజెపిలో చేరి తన గెలుపునకు కృషి చేసినందుకు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి నాయకులు ఉన్నారు.

# మాచారెడ్డి మండలంలో మైనింగ్ మాఫియా ఆగడాలు





**- కే జి ఎఫ్ తరహాలో అక్రమ మైనింగ్**

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

మండలంలో దండుపాలెం ముఠా ఏర్పాటు చేసుకొని గిరిజనుల పేరు మీద కోట్లల్లో లోన్ తీసుకొని వారి సబ్సిడీ కాజేసారు...?ఆయన చేయని అరాచకం అంటూ లేదు...!నక్సలైట్లతో సంబంధాలు ఉన్నాయని వ్యాపారుల వద్ద కాంట్రాక్టర్ల వద్ద కోట్లల్లో వసూల్లు...కాంట్రాక్టర్ అవతారం ఎత్తి వేసిన రోడ్డుకు రెండుసార్లు, మూడుసార్లు బిల్లులు లేపి అటు ప్రభుత్వాన్ని ప్రజలను మోసం చేసి వందల కోట్లు సంపాదించాడు...?ఆయనపై ఎవరైనా వార్త రాస్తే బెదిరించడం కిడ్నాప్ చేయడం నానా చిత్ర హింసలు పెట్టి రెండు మూడు రోజుల తర్వాత వదిలేయడం ఆనవాయితీ...!మొన్నకు మున్న పూల రాజు అనే ఒక పార్టీ కార్యకర్తను సినిమా స్టైల్ లో ఊర్లో కరెంట్ కట్ చేసి కిడ్నాప్ చేసి తన వాహనంలో వేసుకుని చితకబాదితే లా అండ్ ఆర్డర్ రక్షించే పోలీసులు అతనిని బతిమిలాడి పూలరాజును విడిపించారు. కానీ అతనిపై కేసు పెట్టే ధైర్యం మాత్రం చేయలేదు.ఏ పార్టీ అధికారంలో ఉంటే అందులో చేరడం.. మాచారెడ్డి మండలాన్ని తన గుప్పిట్లో పెట్టుకోవడం అతని యొక్క ఆనవాయితీ.తన లైసెన్స్ వెపన్ తో బెదిరియ్యడం.. ఎన్నికల సమయంలో ఎదుటి పార్టీ వారిని భయభ్రాంతులకు గురి చేయడం. ఎన్నికలను ఏకగ్రీవంగా మార్చడం ఆయన విధి.ఉమ్మడి మాచారెడ్డి మండలం మంథని దేవునిపల్లి లో కంకర క్వారీని పెట్టి చుట్టుపక్కల రెండు మూడు గ్రామాలను అన్య క్రాంతం చేస్తున్నాడని ప్రజలు బెంబేలెత్తుతున్నారు.నామమాత్రపు అనుమతులు తీసుకొని,అర్ధ రాత్రులు బ్లాస్టింగ్లతో ఈ చుట్టుపక్కల ప్రాంతాన్ని అంతా వాతావరణ కాలుష్యాలతో నింపి ప్రజల ఆరోగ్యాలతో వారి జీవితాలతో ఆడుకుంటున్నాడు.దేవునిపల్లి గ్రామంలో బీటలు వార కుండా ఏ ఒక్క ఇల్లు కూడా మిగలలేదు.ఆ క్వారీ నుండి ఎగిరిపడే దుమ్ము ద్వారా చుట్టుపక్కల వందల ఎకరాలు భూమి పంటలకు పనికిరాకుండా పోతున్నాయి.అతనికి ఎదురుగా నిలబడి ఎవరు మాట్లాడిన అంతే సంగతులు. తన కంకర టిప్పర్లతో గుద్ది చంపుతాడు. లేకపోతే తన అనుచరులతో కిడ్నాప్ చేయించి వాళ్ళ నోరు మూయిస్తాడు.ఇలా చెప్పుకుంటూ వెళ్తే అతను చేయని నేరం అంటూ ఉండదు.అక్రమ మధ్యంలో అతని హస్తం, భూ కబ్జాలో అతని హస్తం. పాల్వంచ మర్రి వద్ద చెరువులో షట్టర్లు కట్టి అమ్మడం, అసైన్మెంట్ ల్యాండ్లలో వెంచర్ చేసి అమాయకులకు అమ్మడం లో అతని అనుచర వర్గం దిట్ట. ఏర్పడిన కొత్త ప్రభుత్వమైన అతనిపై ఎంక్వయిరీ చేసి అతని ఆగడాలను అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.ఇప్పుడైనా అతనిని మాచారెడ్డి మండలం నుండి బహిష్కరణ విధించి,అతని వద్ద ఉన్న లైసెన్స్ తుపాకులను స్వాధీన పరుచుకొని రాబోయే స్థానిక ఎన్నికలను సజావుగా సాగనివ్వాలని మాచారెడ్డి మండల ప్రజల మూగ ఆవేదన తెలుపుతున్నారు.

## బాన్సువాడలో ఘనంగా అర్సపల్లి సాయి రెడ్డి రుషితుల్య మహొూత్సవ వేడుక.....

టైమ్స్ ఆఫ్ వార్త ౧- బాన్సువాడ:



బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని అయ్యప్ప ఆలయ ప్రాంగణంలో ఆదివారం కామారెడ్డి జిల్లా బిజెపి మాజీ ప్రధాన కార్యదర్శి అర్సపల్లి సాయి రెడ్డి గురు స్వామి రుషితుల్య మహొూత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజ, మెట్ల పూజ, భజన, సంకీర్తనలతో పాటు, అతిథులకు, గురు స్వాములకు, అర్చకులకు, సన్మానించారు. ఈ సందర్భంగా నాచారం ఆశ్రమం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మధుసూదనానంద సరస్వతి స్వామీజీ ముఖ్యఅతిథిగా విచ్చేసి భక్తులను ఉద్దేశించి ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. అయ్యప్ప నామస్మరణతో, భక్తి గీతాలతో, అయ్యప్ప శరణు ఘోషతో, ఆలయ ప్రాంగణం మారుమోగింది. మాత స్వాములు, భక్తులు, అయ్యప్ప గురు స్వాములు, స్వాములు, భారీ సంఖ్యలో హాజరై తీర్థ, ప్రసాద, నైవేద్యాలు తో పాటు అన్నప్రసాదాన్ని స్వీకరించి అయ్యప్ప స్వామి కృపకు పాత్రులయ్యారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ అయ్యప్ప మాల ధారణ వ్యవస్థాపక గురుస్వాములు బేజుగం శంకర్ గుప్తా గురు స్వామి, కొత్తకొండ భాస్కర్ గురు స్వామి తోపాటు బాన్సువాడ అయ్యప్ప ఆలయ కమిటీ అధ్యక్షుడు ముదిరెడ్డి విట్టల్ రెడ్డి గురుస్వామి, కార్యదర్శి శంకర్ గౌడ్ గురు స్వామి, కోశాధికారి ధన గారి కృష్ణారెడ్డి గురుస్వామి, తోపాటునిజాంబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే ఎండల లక్ష్మీనారాయణ తో పాటు బిజెపి నాయకులుదొరబాబు, రైతు సమన్వయ సమితి కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ దుద్దాల అంజిరెడ్డి, బాన్సువాడ ఏఎంసీ మాజీ చైర్మన్ పాత బాలకృష్ణ గుప్త తోపాటు, భక్తులు తదితరులు, పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
18-12-2023



# అట్టడుగు వర్గాలకు సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేయాలి





## భారత ప్రభుత్వ సంయుక్త కార్యదర్శి అశ్విన్ శ్రీవాత్సవ

## వికసిత్ భారత్ సంకల్ప యాత్రకు విశేష స్పందన

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమాభివృద్ధి పథకాల ఫలాలు అట్టడుగు వర్గాల వారికి అందేలా కృషి చేయాలని భారత ప్రభుత్వ సంయుక్త కార్యదర్శి అశ్విన్ శ్రీవాత్సవ అన్నారు. అర్హులైన వారు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని జీవన ప్రమాణాలను మెరుగుపర్చుకున్నప్పుడే ప్రభుత్వ సంకల్పం నెరవేరి ఆయా పథకాలకు సార్థకత చేకూరుతుందని సూచించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు వీలుగా చేపట్టిన వికసిత్ భారత్ సంకల్ప యాత్రకు నిజామాబాద్ జిల్లాలో విశేష స్పందన లభిస్తోంది. ఆదివారం మోపాల్ మండలం కంజర, డిచ్పల్లి మండలం మెంట్రాజ్ పల్లి గ్రామాలలో కొనసాగిన సంకల్ప యాత్ర కార్యక్రమాలలో పెద్ద సంఖ్యలో ప్రజలు భాగస్వాములయ్యారు. భారత ప్రభుత్వ సంయుక్త కార్యదర్శి అశ్విన్ శ్రీవాత్సవ్, ఐ.ఏ.ఎస్ ముఖ్య అతిథిగా విచ్చేయగా అదనపు కలెక్టర్ చిత్రామిశ్రా తదితర అధికారులు పాల్గొన్నారు. ఆయా వర్గాల వారి కోసం కేంద్రం అమలు చేస్తున్న పథకాల గురించి అవగాహన కల్పిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూర్చాలనే ప్రధాన లక్ష్యంతో భారత ప్రభుత్వం వికసిత్ భారత్ సంకల్ప యాత్రను నిర్వహిస్తోందని ముఖ్య అతిథి శ్రీవాత్సవ తెలిపారు. పేద ప్రజలకు మౌలిక సదుపాయాలైన పారిశుద్ధ్యం, ఆర్థిక సహాయం, ఎల్పీజీ గ్యాస్ కనెక్షన్లు, పక్కా ఇండ్లు, ఆహార భద్రత, పౌష్టికాహారం, వైద్యం, స్వచ్ఛమైన తాగునీరు, నాణ్యమైన విద్య అందించడంలో భాగంగా అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, అర్హులైన లబ్ధిదారులు వాటిని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్రను విజయవంతంగా అమలు చేస్తున్నాం.. అదనపు కలెక్టర్ చిత్రా మిశ్రా జిల్లాలో విజయవంతంగా వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని అదనపు కలెక్టర్ చిత్రామిశ్రా అన్నారు. జిల్లాలోని 530 గ్రామ పంచాయతీలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, సంకల్ప యాత్రను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా గ్రామ, జిల్లాస్థాయి కమిటీలను ఏర్పాటు చేశామని వివరించారు. ఈ కమిటీలలో ఆయా శాఖల జిల్లా అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు, అంగన్వాడీ ఉద్యోగులు, పాఠశాల హెడ్మాస్టర్లు, ఆశ వర్కర్లు తదితరులంతా క్షేత్రస్థాయిలో భాగస్వాములై వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ముందుకు తీసుకువెళ్లేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. సంకల్ప యాత్ర సందర్భంగా అర్హత కలిగిన వారికి ఆయా పథకాల కింద లబ్ధి చేకూరుస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయుష్మాన్ భారత్– పి ఎం జె ఏ వై, పీఎం గరీబ్ కళ్యాణ్ అన్న యోజన, దీన్ దయాల్ అంత్యోదయ యోజన, పీఎం ఆవాస్ యోజన, పీఎం ఉజ్వల యోజన, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి, కిసాన్ క్రెడిట్ కార్డ్, పీఎం పోషణ అభియాన్, హర్ ఘర్ జల్ – జల్ జీవన్ మిషన్, సర్వే ఆఫ్ విలేజెస్ అండ్ మ్యాపింగ్ విత్ ఇంప్రూవైస్డ్ టెక్నాలజీ ఇన్ విలేజెస్ ఏరియాస్, జన్ దన్ యోజన, జీవన్ జ్యోతి బీమా యోజన, సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, నానో ఫెర్టిలైజర్, ముద్ర యోజన తదితర పథకాల గురించి సంబంధిత శాఖల అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. వివిధ పథకాల కింద దరఖాస్తులు సైతం స్వీకరించారు. ఇప్పటికే కేంద్ర పథకాల ద్వారా ప్రయోజనం పొందిన పలువురు లబ్ధిదారులతో మాట్లాడించారు. సంక్షేమ పథకాలకు సంబంధించిన వివరాలతో కూడిన కరపత్రాలు, గోడప్రతులు, క్యాలెండర్లను ఆవిష్కరించి, ప్రజలకు పంపిణీ చేశారు. ఉచిత ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలు అందించారు. సంకల్ప యాత్ర కార్యక్రమాలలో జెడ్పి సీఈఓ గోవింద్, డీఆర్డీఓ చందర్, డీపీఓ జయసుధ, లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్ రావు, ఎస్సీ కార్పొరేషన్ ఈ.డీ రమేష్, ఎన్ వై కె కో– ఆర్డినేటర్ శైలి బెల్లాల్, డిచ్పల్లి ఎంపీపీ గద్దె భూమన్న, సర్పంచ్ నర్సయ్య, ఎంపీటీసీ సౌమ్య, ఎంపిడిఓ గోపి, మోపాల్ ఎంపీఓ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి బేస్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలకు మిట్టపల్లి క్రీడాకారులు



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ స్పోర్ట్స్

తెలంగాణ రాష్ట్ర స్థాయి బేస్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలకు మిట్టపల్లి స్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారు. స్కూల్ గర్ల్స్ ఫెడరేషన్ క్రీడల్లో భాగంగా ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు తెలంగాణ రాష్ట్ర జట్టులో చోటు సాధించారు. ఈనెల 16 నుంచి 18 వరకు మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ లోజరుగుతున్న 67వ రాష్ట్ర స్కూల్ గేమ్స్ బేస్ బాల్ అండర్–17 పోటీలకు జిల్లా పరిషత్ హై స్కూల్ మిట్టపల్లి క్రీడాకారులు బాలుర విభాగంలో రాథోడ్ మురళి, కొమిరె విష్ణు, బాలికల విభాగంలో కొమిరె గంగా జమున, గాండ్ల రసజ్ఞ పాల్గొంటున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుశీల్ కుమార్, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు మర్కంటి గంగా మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ప్రధానోపాధ్యాయులు సుశీల్ కుమార్, ఉపాధ్యాయ బృందం అభినందిస్తూ రాష్ట్రస్థాయిలో రాణించి జాతీయ పోటీలకు ఎంపిక కావాలన్నారు.

# కర్ణాటక నీటిపారుదల శాఖ మంత్రి బోసు రాజుని

## మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు

## యలమంచిలి శ్రీనివాసరావు..



టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

కర్ణాటక నీటి పారుదల శాఖా మంత్రి భోసురాజు ని ఆదివారం మర్యాద పూర్వకముగా రాయచురు లో ఆయన నివాసములో కలిసిన బాన్స్ వాడ నియోజకవర్గం నాయకులు, రాష్ట్ర మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు, యలమంచిలి శ్రీనివాస్ రావు వారితో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు మొయినుద్దిన్ , ప్రశాంత్ పటేల్ , సొసైటీ డైరెక్టర్ గంగప్ప,తదితరులు, వారి వెంట ఉన్నారు.

# పాడి పశువులపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలి



టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

మారుతున్న సీజన్ కు అనుగుణంగా పంటల విషయంలో జాగ్రత్తలు తీసుకుంటామో పాడిపశు వుల విష యంలోనూ అవే జాగ్రత్తలు తీసు కోవాలని జిల్లా పశు సంవర్ధక శాఖాధికారి సింహారావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సాధారణంగా శీతాకాలంలో పశువులు మేత మేయ డానికి అంత ఆసక్తి చూపవని, దీని వల్ల పాల ఉత్పత్తి తగ్గ తుందని అందుకే పశువులకు అందించే దాణా విషయంలో మార్పులు చేసుకోవాలని సూచించారు. అదే విధంగా చలిలో పగటి సమయం తక్కువగా, రాత్రి సమయం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి పాలను ఉదయం 6 గంటల నుంచి 7 గంటల మధ్య, సాయంత్రం 4 నుంచి 5 గంటల మధ్య పితకడం మంచిదని తెలిపారు. శీతాకాలంలో ఉష్ణోగ్రతలు తక్కువగా ఉంటుందని, పశువుల శరీరం వేడిగా ఉంచేందుకు అవసరమైన ఆహారాన్ని సమీపంలోని పశువైద్యుని సలహాతో అందించాలని, లేకుంటే పశువులు మేత సరిగా తినక పాల ఉత్పత్తి తగ్గే అవకాశం ఉంటుందని అన్నారు. చలి కాలంలో దోమ కాటు, ఇతర వైరస్ లు వ్యాప్తి వల్ల గొర్రెలు, మేకలు, గేదెలు, ఆవులు రోగాల బారిన పడే అవకాశం ఎక్కువగా ఉంటుందని, ఆరు బయట పశువులను ఉంచిన షెడ్ల చుట్టూ వెచ్చగా ఉండేందుకు గోనె సంచులు కట్టాలన్నారు. వెటర్నరీ డాక్టర్ల సూచన మేరకు పశుదాణాలో పోషక విలువలు, మాంసకృత్తులు, శక్తిని ఇచ్చే పదార్థాలు ఉండేలా చూసుకోవాలని సూచించారు. చలిగా ఉండే ఉదయం, రాత్రి వేళల్లో పశువులకు ఎండుగడ్డి, పొడి దాణాను, ఉదయం 11 గంటల ప్రాంతంలో పచ్చగడ్డిని అందించాలన్నారు. అలాగే పదువులకు నీటి తొట్టేలో గోరు వెచ్చని నీటిని అందించాలని, నీటిని తొట్టిలోన ఎప్పటికప్పుడు మారుస్తూ ఉండాలన్నారు. చలి కాలంలో పశువులకు గాలి కుంటు వ్యాధి ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుందని, ముందుగానే ఈ వ్యాధికి సంబంధించిన టీకాను వేయించాలన్నారు. పాలు ఎక్కువగా ఇచ్చే పశువులకు మరిన్ని పోషకాలతో కూడిన దాణాను అందించాలని పశు వైద్యాధికారి సింహ రావు తెలిపారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన పోచారం



టైమ్స్ ఆఫ్ వార్త ౧– బాన్సువాడ:

బాన్సువాడ మున్సిపాలిటీ, బాన్సువాడ గ్రామీణ, బీర్కూరు, నస్రుల్లాబాద్ మండలాలకు చెందిన 118 మందికి కళ్యాణలక్ష్మీ చెక్కులను బాన్సువాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం లబ్ధిదారులకు అందజేసిన మాజీ మంత్రి, మాజీ శాసన సభాపతి, అసెంబ్లీ సీనియర్ఎమ్మెల్యే, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి .ఈసందర్భంగా పోచారం మాట్లాడుతూ...ఆడబిడ్డ ఇంటికి లక్ష్మీ. కూతురు అయినా కోడలు అయినా ఇద్దరు సమానమే. స్త్రీ లేకపోతే ప్రపంచం లేదు. ఎవరైనా తల్లి కన్న బిడ్డలే. తల్లి ఆరోగ్యంగా ఉంటే బిడ్డలు ఆరోగ్యంగా బాగుంటారు. గత సెప్టెంబర్ వరకు బాన్సువాడ నియోజకవర్గంలో కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకం ద్వారా 15,000 మందికి రూ.130 కోట్ల రూపాయల నిధులు ఇచ్చాం. తల్లి ఆరోగ్యం కోసం అంగన్వాడీ కేంద్రాలలో పౌష్టికాహారం పెడ్తున్నారు. గర్భవతులు, పిల్లల కోసం బాన్సువాడ లో రూ. 20 కోట్లతో 100 పడకలతో మాతా–శిశు ఆసుపత్రి నిర్మించాం. నెలలు నిండకముందే పుట్టిన శిశువుల కోసం ప్రత్యేకంగా ఎస్ ఎన్ సి యు వార్డు ఏర్పాటు చేశాం. ఆసుపత్రిలో పేషెంట్ల కోసం బలవర్ధకమైన ఆహారం పెడుతున్నాం. సహాయకుల కోసం ప్రత్యేకంగా షెడ్ నిర్మించాం. అవసరమైన వారికోసం అందుబాటులో ఉండడానికి బ్లడ్ బ్యాంకు ఏర్పాటు చేయించాంఅని తెలిపారు. బాన్సువాడ నియోజకవర్గం లో మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరం అన్ని కనీస మౌలిక వసతులు ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సొసైటీ అధ్యక్షుడు ఏర్వాల కృష్ణారెడ్డి, స్థానిక బారాస ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, లబ్ధిదారులు, తదితరులు, పాల్గొన్నారు.

# రుద్రూర్ లో ఘనంగా పోచారం సురేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త ౧– బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గ బారాస ఇంచార్జ్. రాష్ట్ర యువ నాయకులు, మాజీమంత్రి, మాజీ స్పీకర్, అసెంబ్లీ సీనియర్ ఎమ్మెల్యే, పోచారం శ్రీనివాస్ రెడ్డి రెండవ తనయుడు పోచారం సురేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను బాన్సువాడ నియోజకవర్గం రుద్రూర్ మండల కేంద్రంలో బారాస పార్టీ కార్యాలయం ఆవరణలో కార్యకర్తలు, నాయకులు, ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రుద్రూర్ మండల బారాస ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, అభిమానులు, బారాస పార్టీ శ్రేణులు, పోచారం కుటుంబ సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

# కుటుంబ సభ్యులపై దాడి ఘటనలో పోలీసుల విచారణ




టైమ్స్ ఆఫ్ వార్త–బిక్కనూర్

బిక్కనూరు మండలంలోని మోటాట్ పల్లి గ్రామానికి చెందిన భీమరి నరేష్, అతని తల్లి శ్యామలపై, ఈనెల 15వ తేదీన శుక్రవారం అదే గ్రామానికి చెందిన బోయిని వెంకటేష్, బి మరిసాయిలు, శిరీష దాడి చేసి గాయపరిచారని స్థానిక పోలీస్ స్టేషన్లో శనివారం ఫిర్యాదు చేయగా, ఎస్సై సాయి కుమార్ గ్రామానికి వెళ్లి విచారణ జరిపారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

# నలుగురు కార్పొరేటర్లు తిరిగి భారతీయ జనతా పార్టీలోకి

## ఘర్వాపసిలో పార్టీ కండువాతో ఆహ్వానించిన సునీల్

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



నిజామాబాదు నగరం లోని నలుగురు కార్పొరేటర్లు తిరిగి సొంత పార్టీ అయిన భారతీయ జనతా పార్టీలోకి తిరిగి వచ్చేసారు. గత ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులుగా గెలుపొందిన పలువురు కార్పొరేటర్లు తమ నిర్ణయాన్ని మళ్లీ సొంత గూటికి చేరేందుకు నిర్ణయించుకున్నారు. తమ డివిజన్ అభివృద్ధి తోపాటు స్వార్థ ప్రయోజనాల దృష్ట్యా భారత రాష్ట్ర సమితి పార్టీ గులాబీ దళంలోకి చేరారు. తాజాగా జరిగిన ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి అయిన ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా ఎమ్మెల్యేగా గెలుపొందడంతో వారు తిరిగి కాషాయ దళంలో చేరారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా కార్యాలయం లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నలుగురు కార్పొరేటర్లు కాషాయ గూటికి చేరారు. ఈ సందర్భంగా వారికీ జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్ పార్టీ కండువా వేసి వారికీ పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సునీల్ బాన్సల్ మాట్లాడుతూ ఘర్ వాపసిలో భాగంగా బీజేపీ లోకి రావడం సంతోషం అన్నారు. పార్టీ బలోపేతనికి కృషి చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో అర్బన్ శాసనసభ్యులు దన్పాల్ సూర్యనారాయణ గుప్తా, జిల్లా అధ్యక్షుడు బస్వా పురం లక్ష్మి నరసయ్య, మాజీ ఎమ్మెల్యే ఎండల లక్ష్మి నారాయణ, చేరిక అయినవారు మల్లేష్ యాదవ్, బైకన్ సుధా మధు, ఆకుల హేమలత శ్రీనివాస్, సుంకరి నారాయణ ఉన్నారు.

# జె ఎన్ టి యూ యూనివర్సిటీ క్యాంపస్ కళాశాల విద్యార్థుల కు గొప్ప శుభ వార్త

## 2022 సం..విద్యార్థుల కు 30 గ్రేస్ మార్కులు కలుపుతూ ఉత్తర్వు లు జారీ...తక్షణమే అమలు..

## విద్యార్థులు ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ కుమార్ రెడ్డి ని కలసి కృతజ్ఞతలు తెలియ చేశారు....

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి



జె ఎన్ టి యూ యూనివర్సిటీ క్యాంపస్ కళాశాల లో చదువు తున్న విద్యార్థిని విద్యార్థులకు 2022లో జరిగిన ఫైనల్ సెమిస్టరు పరీక్షలలో తక్కువ మార్కులతో ఫెయిల్ అయిన విద్యార్థులకు యూనివర్సిటీ అధికారులు 30మార్కులు గ్రేస్ మార్కులు కలుపుతూ ఉత్తర్వు లు జారీ చేసింది. లెట్రల్ ఎంట్రీ విద్యార్థులకు 23 మార్కులు కలిపారు తక్షణమే ఈ నిర్ణయం అమలు లోకి వస్తుంది, అని జీవో లో పేర్కొన్నారు. ఇలా గ్రేస్ మార్క్ లు ఇవ్వడం వల్ల పలు డిపార్ట్మెంట్ లో ని విద్యార్థులకు మేలు జరిగింది. చాలా కాలం గా విద్యార్థులు గ్రేస్ మార్కులు ఇవ్వాలని యూనివర్సిటీ వారిని కోరుతున్నారు. కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కే విజయ కుమార్ రెడ్డి పలు విభాగం లోని హెచ్ ఓ డి లతో పలు మార్లు చర్చలు చేసి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయం వల్ల బీటెక్ విద్యార్థులకు అధికం గా మేలు జరుగుతుంది. ప్రిన్సిపాల్ యూనివర్సిటీ అధికారుల నిర్ణయం పట్ల విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. పలువురు విద్యార్థులు ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ కుమార్ రెడ్డి ని కలసి కృతజ్ఞతలు తెలియ చేశారు....

# ద్విచక్ర వాహనాన్ని డి కొట్టిన ఆర్ టి సి బస్

టైమ్స్ ఆఫ్ వార్త రామాయంపేట మెదక్



మెదక్ జిల్లా రామయంపేట మండలంలో 44 జాతీయ రహదారి దామర చెరువు మూల మలుపు వద్ద కామారెడ్డి వైపు నుండి వస్తున్న ఆర్ టి సి బస్ కామారెడ్డి వైపు వెళుతున్న ద్వి చక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ద్వి చక్ర వాహనంపై వెళు తున్న వ్యక్తీకి గాయాల య్యాయి. 108 లో ప్రభుత్వ అస్పత్రి కి తరలించారు. వాహన దారుని వివరాలు తెలియ వలసి ఉంది.

TIMES OF VARTHA (18-12-23)f_times of varha main (13-2).qxd 12/18/2023 5:42 AM Page 4



# సహాయం పొందండి..పెద్దయ్యాక ఇతరులకు సహాయపడండి

### మానవతా సదన్ పిల్లలకు మేము అండగా ఉంటాం
### సామూహిక పుట్టినరోజు వేడుకల్లో ఇన్నర్ వీల్ ఇందూర్ క్లబ్ అధ్యక్షురాలు డాక్టర్ స్రవంతి

టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ





సహాయం పొందుతున్న ప్రతి ఒక్కరూ బాగా చదువుకొని పెద్దయ్యాక ఉన్నత స్థాయిలో స్థిరపడి ఇలాంటి నిస్సహాయులకు సహాయం అందించే వారిగా ఎదగాలని, మానవతా సదన్ అనాధాశ్రమంలో చదువుతున్న విద్యార్థులందరికీ ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ ఇందూర్ సభ్యులంగా ఎప్పటికీ అండగా ఉంటామని ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ ఇందూర్ అధ్యక్షురాలు డాక్టర్ స్రవంతి చిద్రవార్ అన్నారు. డిచ్పల్లి లోని మానవతా సదన్ అనాధ విద్యార్థుల మధ్య ఇన్నర్ విల్ క్లబ్ ఆఫ్ ఇందూర్ ఆధ్వర్యంలో సామూహిక పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్రవంతి మాట్లాడుతూ సమాజసేవ కార్యక్రమంలో భాగంగా ఎన్నో విధాలుగా సమాజానికి సేవలు అందిస్తున్నామని ఈ నేపథ్యంలోనే మానవత సదన్ లో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన అక్కర్లను అందించేందుకు ఇప్పటికీ అందుబాటులో ఉంటామన్నారు. వారికి అవసరమైన వాటిని తమ దృష్టికి తీసుకొస్తే వీలైనంత సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఇక్కడున్న అందరూ స్నేహితులుగా, స్నేహపూర్వక అనుబంధాలను పెంచుకుంటూ ఒకరికొకరు సహాయపడుతూ ప్రేమ ఆప్యాయతతో ఉండాలన్నారు. ఇందులో భాగంగా ఇక్కడ ఉన్న సుమారు 100 మందికి పైగా విద్యార్థిని విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి పుట్టినరోజు సంబరాలు జరుపుకున్నారు. అదేవిధంగా నోట్ బుక్ లతోపాటు ఇతర స్టడీ మెటీరియల్ ను విద్యార్థులందరికీ అందజేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ వైస్ చైర్ పర్సన్ ప్రేమలత, పాస్ట్ ప్రెసిడెంట్ మనిషా జోషి, ఐ ఎస్ ఓ నేహా అగర్వాల్, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రియాంక, సెక్రెటరీ నందిని గిల్డా, జాయింట్ సెక్రెటరీ షీతల్ మోదాని, ఎగ్జిక్యూటివ్ నెంబర్లు కీర్తి అగర్వాల్, రాధిక గిల్డా, మానవతా సదన్ లైజన్ ఆఫీసర్ పి. సుధాకర్ రావు, కేర్ టేకర్లు రమేష్, రవి, మెంట్రాజ్ పల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ జిహెచ్ఎం కే. రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లాలో శాసనసభ ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులకు సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి

నిజామాబాద్ జిల్లా బిజెపి కార్యాలయంలో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమీక్ష, లోక్ సభ ఎన్నికల సన్నాహక సమావేశం ఆదివారం నిర్వహించారు. అనంతరం ఉమ్మడి జిల్లాలో గెలిచిన బిజెపి ఎమ్మెల్యేలను తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ సునీల్ బన్సల్ నూతనంగా ఎన్నికైన నిజామాబాద్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి, ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డిని పూల బొకే తో అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేసిన రామ్ ఫౌండేషన్ ప్రతినిధులు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ రామ్ ఫౌండేషన్ ప్రతినిధులు అయ్యప్ప పూజ జరిగిన హనుమాన్లు గుప్తా ఇంట్లో మిగిలిన అన్నప్రసాదాన్ని 50 మంది నిరుపేదలకు పంచి పెట్టడం జరిగింది. బాన్సువాడ రామ్ ఫౌండేషన్ ప్రారంభించిన నాటి నుండి నేటి వరకు దాతల సహకారంతో 39 వేల మందికి ఒక పూట భోజనాన్ని పెట్టడం జరిగిందని ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగరాజు గుప్తా కండక్టర్ తెలిపారు. ఇలాంటి మహత్తర కార్యక్రమం విజయవంతం కావడానికి మనసా, వాచా, కర్మణా, ప్రత్యక్షంగా, పరోక్షంగా, సహాయ సహకారాలు అందిస్తున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా బాన్సువాడ రామ్ పౌండేషన్ తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు, ధన్యవాదాలు, తెలిపారు.

## బోధన్‌లో ఘనంగా జాతీయ పెన్షనర్స్ దినోత్సవం





టైమ్స్ ఆఫ్ వార్త - బోధన్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్వర్యంలో జాతీయ పెన్షనర్స్ దినోత్సవాన్ని బోధన్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రాజేశ్వర్ మాట్లాడుతూ... పెన్షన్ వుంటే టెన్షన్ వుండదు అని,పెన్షన్ వుండటం వలన ఎవరిపై ఆధార పడకుండా బ్రతుకుతున్నమనీ, నిత్యం వ్యాయామాలు చేస్తు ఆరోగ్యంగా ఉన్నామని తెలిపారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎసిపి కిరణ్ కుమార్ మాట్లాడుతూ... ఈవయసులో కూడా చాలా ఉత్సాహంగా వుండటం గొప్ప విషయమని, మీ ఆశీస్సులు తనకు కూడా వుండాలని,ఇకపై కూడా అయురారోగ్యలతో వుండాలని తెలిపారు. పెన్షనార్స్ డే సందర్భంగా నిర్వహించిన అటల పోటీలలో గెలుపొందిన వారికి ముఖ్య అతిథిదులుగా విచ్చేసిన ఎసిపి కిరణ్ కుమార్, విశిష్ట అతిథి ఎమ్మార్వో గంగాధర్,ఏటీఓ వెంకట రమణ రెడ్డి ల చేతుల మీదుగా బహుమతులను అందజేశారు.అనంతరం పలువురిని సన్మానించారు. ఈకార్యక్రమంలో సభా అధ్యక్షులు మురహరి, సెక్రటరీ రాజేశ్వర్, ట్రెజరర్ సాయిలు,పదవి విరమణ పొందిన ఉద్యోగులు పాల్గొన్నారు.

## కండక్టర్ లేకుండా పది కిలోమీటర్ల ప్రయాణించిన ఆర్టీసీ బస్సు




టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ :

బాన్సువాడ బస్టాండ్ నుండి నిజాంబాద్ వెళ్లే ఆర్టీసీ ఎక్స్ప్రెస్ బస్సు ఆదివారం కండక్టర్ లేకుండానే సుమారు 10 కిలోమీటర్ల దూరం వెళ్లిన తర్వాత ప్రయాణికులు డ్రైవర్ దృష్టికి తీసుకెళ్లడంతో సంఘటన వెలుగు చూసింది. డ్రైవర్ కండక్టర్ గురించి వాకాబు చేసిన ఎటువంటి స్పందన లేకపోవడంతో బస్సును నిలిపివేశారు. మనిషి చేస్తున్న పని పట్ల ఏకాగ్రత లేకపోవడంతో ఇలాంటి సంఘటనలు తరచుగా జరుగుతూ ఉంటాయి. ప్రతి ఒక్కరు వాడు చేస్తున్న బాధ్యతల పట్ల ఏకాగ్రత కోల్పోతే ఈ విధంగా జరుగుతుంది అనడానికి ఇది ఒక పెద్ద ఉదాహరణ.

## అయ్యప్ప స్వామి మహా మండల పూజ ఏర్పాట్లను పరిశీలించిన గురుస్వాములు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో డిసెంబర్ 27న నిర్వహించ తలపెట్టిన బాన్సువాడ అయ్యప్పస్వామి మహా మండల పడిపూజ వేడుకల ఏర్పాట్లను అయ్యప్ప మాల ధరించిన గురుస్వాములు పరిశీలించారు. పూజ మండపం ఏర్పాటు, అన్న ప్రసాదం వితరణ కౌంటర్లు ఏర్పాటు, ఇతరాత్ర సౌకర్యాల గురించి చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ అయ్యప్ప సేవా సమితి అధ్యక్షుడు ముదిరెడ్డి విట్టాల్ రెడ్డి తోపాటు గురుస్వాములు కొత్తకొండ భాస్కర్, పిన్నూరి మల్లికార్జున్ రావు, తాటి ప్రశాంత్ కుమార్ గుప్త, కంకణాల అరవింద్ కుమార్ గుప్తా, తోపాటు భక్తులు దొనకంటి సాయిలు యు డి సి, తదితరులు, ఉన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో నార్మల్ డెలివరీలు పెంచాలి

### జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్


టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం



ప్రభుత్వ ఆసుపత్రుల్లో నార్మల్ డెలివరీలు పెంచాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. ఆదివారం కలెక్టర్, జిల్లా ప్రధాన ఆసుపత్రి, మాతా శిశు సంరక్షణ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు. మాతా శిశు సంరక్షణ వార్డులలో పేషెంట్లకు అందిస్తున్న వైద్య సదుపాయాలపై ఆరా తీశారు. బాలింతలతో మాట్లాడి వైద్య సేవలను గురించి తెలుసుకున్నారు. పేషంట్లకు పెట్టే భోజనం అందుతున్నది, ఎలావుంది, వైద్యులు, సిబ్బంది విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. రోగుల సహాయకులతో మాట్లాడి, సేవలు, సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించిన కలెక్టర్, విధులందు సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు పేద వారు ఎక్కువగా వస్తారని, మెరుగైన సేవలు అందించి, ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకం పెంచాలన్నారు. ప్రభుత్వం వైద్యానికి ప్రాధాన్యత నిచ్చి, కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు అందిస్తుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా ఆర్ఎంఓ డా. రాంబాబు, వైద్యాధికారులు, తదితరులు న్నారు.

## ప్రత్యేక అలంకరణలో శ్రీ ఏడుపాయల దుర్గామాత

టైమ్స్ అఫ్ వార్త - మెదక్



జిల్లాలోని పాపన్నపేట మండలం నాగసన్ పల్లి శివారు లో వెలిసిన శ్రీ ఏడుపాయల వనదుర్గ భవాని మాతకు ఆదివారం ఉదయం ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం భవాని మాతకు భానువాసరే సందర్భంగా భక్తుల ఇలవేల్పు వన దుర్గ భవాని మాతకు పంచామృతాలు, పవిత్ర గంగాజలంతో విశేష అభిషేక పూజలు అందించి, అమ్మవారిని మెతుకు సీమ అన్నపూర్ణ అవతారంలో అలంకరించారు. అనంతరం మంగళహారతి దూప, దీప, నైవేద్యం నివేదన చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఆటో డ్రైవర్లను ఆదుకోవాలి

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:



హనుమకొండ జిల్లా అయినవోలు మండలంలో విలేకరుల సమావేశంలో నల్లబెట్ట చిన్న రాజు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా ప్రకటించిన మహాలక్ష్మి ఆర్టీసీ ఉచిత ప్రయాణం వల్ల నిరుద్యోగులైన ఆటో డ్రైవర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ కుటుంబాలను పోషించుకోవ డానికి ఎందరో నిరుద్యోగ యువకులు ఉపాధి అవకాశాలు లేక ఆటో డ్రైవర్లుగా మారి, ప్రైవేట్ పైనాన్స్ లలో అప్పులు చేసి, అరకొర రోజువారీ ఆదాయంతో తమ జీవితాలను గడుపుతున్నారని అన్నారు. అలాంటి వారి జీవితాలలో మహిళలకు మహాలక్ష్మి ఉచిత ఆర్టీసి ప్రయాణం వల్ల వారి జీవితాలు రోడ్డున పడ్డాయని, అందుకు ప్రభుత్వం చొరవ తీసుకుని వారికి ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. అందుకు వారికి నిరుద్యోగ భృతిని కల్పించి, నెలకు పదివేల రూపాయల నగదును వారి అకౌంట్లో వేయాలని నల్లబెట్ట చిన్నరాజు డిమాండ్ చేశారు.

## ప్రభుత్వం వెంటనే బెల్ట్ షాపులను శాశ్వతంగా తొలగించాలి

### సామాజిక కార్యకర్త రాజారపు రాజ్ కుమార్

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:



తెలంగాణా రాష్టంలో, గ్రామాలలో బెల్ట్ షాప్ ల రూపంలో మద్యం ఏరులై పారుతోందని సామాజిక కార్యకర్త రాజారపు రాజ్ కుమార్ ప్రజాపతి ఆదివారం ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెల్ట్ షాపులలో అక్రమ మద్యం అమ్మకాల వల్ల గ్రామాల్లో ఉన్న మధ్య తరగతి కుటుంబాల జీవితాలు చిన్నాభిన్నమౌతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి గ్రామాలే పట్టుకొమ్మలని మన పూర్వీకులు, జాతీయ నాయకులు తెలిపారు. కాని నేడు గ్రామాలలో అక్రమ మద్యం దుకాణాల వల్ల యువత, వేల కుటుంబాలు రోడ్డున పడ్డాయని, చిన్నతనంలో యువత మరణాలు సంభవించి, ఎందరో మహిళలు వితంతులుగా మారుతున్నారని అన్నారు. మద్యం మత్తులో చేతికందిన కుమారులు మరణించి, ఎందరో తల్లితండ్రులు అనాధలుగా మారుతున్నారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకుని అక్రమ మద్యం బెల్ట్ షాపులను శాశ్వతంగా తొలగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## నేడు జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం



తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం జిల్లాలో సోమవారం పర్యటించనున్నారు. పర్యటనలో భాగంగా ఉదయం 07.00గంటల నుంచి ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో ఉమ్మడి జిల్లా ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులందరికీ అందుబాటులో ఉంటారు. అనంతరం ఉదయం 09.00గంటల నుంచి 11.00గంటల వరకు ఖమ్మం కలెక్టరేట్లో జరిగే పాలేరు నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన సమీక్షా సమావేశంలో పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం 02.00 గంటలు వరకు మంత్రి తన క్యాంపు కార్యాలయంలో అందరికీ అందుబాటులో ఉంటారు.

# సంక్రాంతిలోపు ఇందిరమ్మ ఇళ్ళు ప్రారంభం

### సంక్రాంతి లోపు ఇందిరమ్మ ఇళ్ళు ప్రారంభం
### రాష్ట్ర రెవెన్యూ,సమాచార,పౌర సంబంధాల,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



తెలంగాణ రాష్ట్రం లో అందరి దీవెనలతో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని,ఇందిరమ్మ రాజ్యం లో ప్రజల ఆశలు,ఆలోచనల కనుగుణంగా అద్భుత పరిపాలన అందిస్తామని,ప్రతి నిమిషాన్ని ప్రజల మంచి కోసం వినియోగిస్తామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. నకిరేకల్ శాసన సభ్యులుగా గెలుపొందిన వేముల వీరేశం గారి విజయోత్సవ ర్యాలీని నకిరేకల్ పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచారశాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల ,లక్ష్మారెడ్డి, తెలంగాణ రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్, టిపిసిసి ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో మెంబర్ చామల శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు దైద రవిందర్, బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య, నకిరేకల్ మండల యం.పి.పి బచ్చుపల్లి శ్రీదేవి-గంగాధర్, నియెజకవర్గ వివిధ మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. సంక్రాంతి లోపు గృహ నిర్మాణ పాలసీ రూపొందించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమం ప్రారంభిస్తామని ఆయన అన్నారు. ఇందిరమ్మ రాజ్యం లో సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంటామని, ప్రజల కష్ట సుఖాలలో పాలు పంచు కుంటామని , కుటుం బాలలో సభ్యుని గా,ఇందిరమ్మ పరిపాలన నిదర్శనంగా తీర్పు ఇచ్చిన ప్రజలకు పరిపాలన అందిస్తామని అన్నారు.ప్రతి మారుమూల ప్రాంతంలో ఉన్న ప్రజల కష్టాలు పరిష్కరి స్తామన్నారు. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు చిత్తశుద్ధితో పేద వారి చెంతకు చేర్చే విధంగా అమలు చేస్తామన్నారు.

TIMES OF VARTHA (18-12-23)f_times of varha main (13-2).qxd 12/18/2023 5:42 AM Page 5





# మాజీ ఎమ్మెల్యే షకీల్ పై వచ్చిన వార్తలు అవాస్తవం..

### బిఆరెస్ పార్టీ నాయకుడు బుద్దె రాజేశ్వర్...

టైమ్స్ ఆఫ్ వార్త - బోధన్



బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ ఆమెర్ కుటుంబీకుల రైస్ మిల్లులపై వివిధ టీవీ చానళ్ళలో,పత్రికల్లో వస్తున్న వార్తలు అవాస్తవమని వాటినితాము ఖండిస్తున్నట్లు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బుద్దె రాజేశ్వర్ పేర్కొన్నారు.ఈమేరకు ఆదివారం సాలురా మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... మాజీ ఎమ్మెల్యే షకీల్ కుటుంబికులకు చెందిన రైస్ మిల్ కు ప్రొక్యూర్మెంట్ ద్వారా ప్రభుత్వం అలాట్ చేసిన దాన్యాన్ని తిరిగి సీఎంఆర్ ద్వారా బియ్యంను ఇవ్వడం జరిగిందని మిగతా దాన్యాన్ని ప్రభుత్వం ఆదేశాల మేరకు తిరిగి వారు సూచించిన రైస్ మిల్లులకు పంపడం జరిగిందని తెలిపారు. గత ఖరీఫ్తో పాటు రబి సీజన్లలో తనకు సంబందించిన రైస్ మిల్లులకు వడ్లు పంపద్దని లిఖిత పూర్వకంగా ప్రభుత్వంకు సదరు మిల్లు నిర్వాహకులు లేఖ ఇవ్వడంతో,అధికారులు ఎటువంటి ధాన్యం పంపలేదని బుద్దె రాజేశ్వర్ తెలిపారు. మాజీ ఎమ్మెల్యే షకీల్ పై కొంతమంది కావాలని రాజకీయ కక్షతో కొన్ని పత్రికల్లో, టీవీలలో వార్తలు రాయిస్తున్నారని అన్నారు.రాజకీయాలలో గెలుపు ఓటమిలు సహజమేనని కానీ కక్ష సాధింపు చర్యలకు పాల్పడం సరికాదని అన్నారు.ప్రస్తుతం మాజీ ఎమ్మెల్యే షకీల్ అందుబాటులో లేరని ఇట్టి విషయం పై వివరణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం రైస్ మిల్లులకు ప్రొక్యూర్ మెంట్ ద్వారా వడ్లను ఇవ్వడం జరిగిందని వందల రైస్ మిల్లులు యజమానులు ప్రభుత్వంకు సీఎంఆర్ ద్వారా బియ్యం ఇవ్వవలసి ఉందని ఎక్కడా లేనటువంటి విధంగా కేవలం మాజీ శాసనసభ్యులు షకీల్ కు సంబంధించిన రైస్ మిల్లులపై విచారణ చేపట్టడం రాజకీయ కక్ష అని ఆయన అన్నారు. ఇప్పటివరకు వచ్చిన అధికారులు ప్రాథమిక విచారణలో ఏమి లోపాలు లేకున్నా,ధాన్యంకు సంబందించిన రూ.70కోట్లు ప్రభుత్వంకు ఇవ్వాలని పత్రికల్లో వ్రాయడం బాధాకరం అని అన్నారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం మీడియా వార్తలు రాయాలని,అవాస్తవాలు వ్రాయడం సరికాదన్నారు.

# గవర్నర్ ప్రసంగాన్ని అవమానించడం సిగ్గుచేటు..

### కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి...

### తెలంగాణ రాష్ట్రాన్ని బిఆర్ఎస్ ప్రభుత్వానికి అప్పగిస్తే అప్పుల కుప్పగా మార్చారు : శేరి సతీష్ రెడ్డి..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



గవర్నర్ ప్రసంగం అంతా అసత్యాలు, తప్పులేనని, ప్రసంగం అంతా విని ఓ సభ్యుడిగా సిగ్గుపడుతున్నానని, బిఆర్ఎస్ సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు వ్యాఖ్యానించడం రాష్ట్ర గవర్నర్ ను అవమానించడమేనని కూకట్ పల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి అన్నారు. ఆయన విడుదల చేసిన ఓ పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ పెద్దలను గౌరవించడం మన సంస్కృతి అని, ప్రతి మనిషి తన స్థాయిని మరిచి మాట్లాడితే సమాజం హర్షించదన్నారు. అసెంబ్లీలో గత పదేళ్ల బిఆర్ఎస్ పాలన గురించి మాట్లాడమంటే గత కాంగ్రెస్ ప్రభుత్వాల గురించి ప్రస్తావించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు..? పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాం గురించి మాట్లాడమంటే బిఆర్ఎస్ నాయకులు భయపడుతున్నారని ఆయన ఎద్దేవ చేశారు. అసెంబ్లీ సమావేశాలను సజావుగా సాగనీయకుండా, అడుగడుగునా అడ్డుకోవడం బిఆర్ఎస్ నాయకులకే చెల్లిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ పాలన గురించి మాట్లాడమంటే తమ అవినీతి ఎక్కడ బయటపడుతుందోనని బిఆర్ఎస్ నాయకులు అసెంబ్లీ సమావేశాలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు.మిగులు బడ్జెట్ తో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని బిఆర్ఎస్ ప్రభుత్వానికి అప్పగిస్తే అప్పుల కుప్పగా తయారు చేశారని ఆరోపించారు. ఐదున్నర లక్షల కోట్ల అప్పుల్లో తెలంగాణ రాష్ట్రం కూరుకు పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రజలు ఎన్నుకున్న ముఖ్యమంత్రి కాదని వ్యాఖ్యానించడం కేటీఆర్ అవివేకానికి నిదర్శనమన్నారు. రాష్ట్ర ప్రజల తీర్పును గౌరవించాల్సిన బాధ్యత ప్రతి రాజకీయ నాయకుడిపై ఉందన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో ఇప్పటికే రెండు పథకాలను అమలు చేస్తున్నామని, మరో వంద రోజుల్లో పూర్తిస్థాయిలో మిగిలిన హామీలను అమలు చేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని, నిరుపేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

# ముగిసిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపిక పోటీలు







టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ జిల్లా అథ్లెటిక్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్ జిల్లాల జాతీయ స్థాయి జూని యర్ అథ్లెటిక్ ఛాంపి యన్షిప్ పోటీలు ముగిసాయి. నాగారంలోని రాజారాం స్టేడియంలో అండర్ 14 అండర్ 16 బాల బాలికలకు ఎంపికలు నిర్వహించారు. ఈ కార్య క్రమానికి తెలంగాణ అథ్లెటిక్ అసోసి యేషన్ అబ్జర్వర్గా ఏలిటీ ముత్యంరెడ్డి పర్య వేక్షించారు. ఎంపికల్లో సుమారు 346 అట్లెట్లు పాల్గొన్నారు. ఇందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 13 మంది బాల బాలికలను ఎంపిక చేసి ఫిబ్రవరిలో గుజరాత్లో జరిగే అథ్లెటిక్ మీట్ కి పంపడం జరుగుతుందని అధ్యక్ష కార్య దర్శులు రత్నాకర్ నరాల, రాజా గౌడ్ తెలియ జేశారు.అథ్లెటిక్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ వై.ఆర్.డేవిడ్, టైక్వాండో అసోసి యేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మనోజ్ అతిథులుగా హాజరై ఈ ఎంపికలను ప్రారంభించారు. అనంతరం 60మీటర్లు, 600 మీటర్లు,లాంగ్ జంప్,హై జంప్,షాట్ పోర్ట్,జావిలిన్ అంశాలలో పోటీలు నిర్వహించారు.ముగింపు కార్యక్రమానికి అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నరాల రత్నాకర్ హాజరై మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా గ్రౌండ్ కొరకు ఎంతో ప్రయత్నం చేసినా ఫలితం లేదని, కాంగ్రెస్ గవర్నమెంట్ లో తప్పకుండా నిజామాబాద్ కు ఒక మంచి స్టేడియాన్ని నిర్మించడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అథ్లెట్ కైసర్, వైస్ ప్రెసిడెంట్ కపిల్, జాయింట్ సెక్రెటరీ నరేష్, మహేష్, అజ్మత్ ఖాన్, పిడి, ఈటిలు పాల్గొన్నారు.

## జెఎన్టియూ యూనివర్సిటీ హైదరాబాద్ అథ్లెటిక్స్ బాలుర, బాలికలటీమ్ సెలక్షన్

### ఎపికైన క్రీండకారుల కు కృతజ్ఞతలు తెలియ జేసిన ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ నల్లగొండ అశోక్..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



హకీంపేట్ లోని తెలంగాణా స్పోర్ట్స్ స్కూల్లో జెఎన్టియూ యూనివర్సిటీ పురుషుల మహిళల సెలక్షన్ ట్రయిల్ నిర్వహించడం జరిగింది.ఈ సెలక్షన్ లో యూనివర్సిటీ విద్యార్థుల తో పాటు యూనివర్సిటీ పరిధిలో గల పలు ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు 120 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.సెలక్షన్ లో తెలంగాణా స్పోర్ట్స్ స్కూల్ చీఫ్ కోచ్ రతన్ బోసు పాల్గొన్నారు. జెఎన్టియూ యూనివర్సిటీ క్యాంపస్ ఫిజికల్ డైరెక్ట్ డాక్టర్ నల్ల గొండ అశోక్ డాక్టర్ దిలీప్ క్రీడాకారులు ను ఎంపిక చేశారు...

## శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ చేతుల మీదుగా బ్రోచర్ స్టిక్కర్ ఆవిష్కరణ




టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

శేరిలింగంపల్లి 122 వివేకానంద నగర్ డివిజన్ అధ్యక్షులు భాషిపాక యాదగిరి ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ చేతుల మీదుగా బ్రోచర్ స్టిక్కర్ ఆవిష్కరణ జరిగింది. ఆవిష్కరణ అనంతరం జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లి, వాళ్ళకు అందుబాటులో సంక్షేమ పథకాలు అందరికి అందేలా, ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పని చేయాలనీ వివరించారు..ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు భాషి పాక నాగమణి, దుర్గ రాణి, బస్వంత్ రాజ్,కచ్చిగాళ్ల రమేష్, పరుశురాములు,యాకయ్య,డాన్ వెంకటేష్, దయాకర్ రెడ్డి, కిషన్ రావు, రాంనర్సయ్య, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## చెట్టుపై నుండి పడ్డ గీత కార్మికున్ని పరామర్శించిన ఎక్సైజ్ అధికారులు..



టైమ్స్ ఆఫ్ వార్త -ఎడపల్లి



ఈత చెట్టుపై కల్లు గీత గీస్తుండగా ప్రమాదవ శాత్తు చెట్టుపై నుండి పడి తీవ్ర గాయాల పాలైన ఎడపల్లి మండల కేంద్రానికి చెందిన అంకోల్ సాయగౌడ్ ఇటీవల ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి తిరిగి వచ్చారు.వెన్నుపూసకు తీవ్ర గాయాలు కాగా 6నెలల పాటు విశ్రాంతి తీసుకోవాలని డాక్టర్లు సూచించారు. ఈక్రమంలో సాయగౌడ్ మంచానికే పరిమిత మాయ్యడు.అయితే కుటుంబ సభ్యులు ఆపన్న హస్తం కోసం ఎదురు చూస్తున్నారు.ఈమేరకు బోధన్ ఎక్సైజ్ సీఐ రూప్ సింగ్, ఎస్సై బాలయ్యలు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ప్రభుత్వం ద్వారా ఆబ్కారిశాఖ నుండి ఎక్స్ గ్రేషియా అందేలా కృషిచే స్తామని,సాయగౌడ్ కుటుంబ సభ్యులు దైర్యంగా ఉండాలని అన్నారు.వారి వెంట గౌడ సంఘ సభ్యులు ఆకుల నర్సగౌడ్, బాల్ రాజ్ గౌడ్, నటరాజ్ గౌడ్, తదితరులు ఉన్నారు.

## బిబి పటేల్ని పరామర్శించిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు

టైమ్స్ ఆఫ్ వార్త - బిచ్కుంద



జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ పెద్ద అన్న విట్టల్ రావు పాటిల్ , ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు డోంగ్లీ మండలంలోని సిర్పూర్ గ్రామానికి వెళ్లి బీబీ పాటిల్ గారిని మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తన ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

## మర్యాదపూర్వకంగా సిఐ, ఎస్ఐలను కలిసిన కాంగ్రెస్ నాయకులు

### బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి, ఎద్దు సత్యనారాయణ




టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:



వర్ధన్నపేట సీఐ శ్రీనివాస్, ఎస్ఐ ప్రవీణ్ కుమార్ లను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి, ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కాంగ్రెస్ నేతలు కలిశారు. ఆదివారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ కార్యాలయంలో సీఐ శ్రీనివాస్, ఎస్ఐ ప్రవీణ్ కుమార్ లను కాంగ్రెస్ నాయకులతో కలిసి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి, మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిసి, వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డు కౌన్సిలర్ సమ్మెట సుధీర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## దమ్మనపేటలో పూర్వవిద్యార్థుల సమ్మేళనం

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం దమ్మనపేట జడ్పిహెచ్ఎస్లో 2006-2007 పదోతరగతి పూర్వవిద్యార్థుల సమ్మేళనం కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. 17 సంవత్సరాల తరువాత అందరు కలుసుకోని వారి పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అనంతరం వారికి చదువు చెప్పిన గురువులను పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హైమావతి, రాజలక్ష్మి, వంశీ మోహన్, విద్యార్థులు సుధాకర్, యాదగిరి, వంశీకృష్ణ , వనజ, సుబద్ర, తార తదితరులు పాల్గొన్నారు.



# నేడే చౌటుప్పల్‌కు రాష్ట్ర మంత్రి

# కోమటిరెడ్డి వెంకటరెడ్డి చౌటుప్పల్ రాక

### భారీగా స్వాగతించేందుకు కాంగ్రెస్ శ్రేణులు ఏర్పాట్లు


టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ మంత్రి, ఉమ్మడి నల్గొండ జిల్లా ముద్దుబిడ్డ కోమటిరెడ్డి వెంకట రెడ్డి పదవి బాధ్యతలు తీసుకున్న అనంతరం సోమవారం చౌటుప్పల్‌కు రానన్నారు. ఈ సందర్భంగా మనుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో స్వాగతం పలికేందుకు సన్నహాలు చేపట్టారు. చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ పాలకవర్గం సభ్యులు, జెడ్పీటీసీలు ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ ఎంపీపీలో, సర్పంచులు పార్టీ అనుబంధ సంఘాల నాయకులు బ్లాక్ కాంగ్రెస్ కమిటీ మండల కాంగ్రెస్ కమిటీ సభ్యులు మంత్రికి స్వాగతం పలికేందుకు చౌటుప్పల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్ పిలుపునిచ్చారు.

# బాధితులకు బూతుస్తాయి సభ్యుల సహాయానిది నుండి చెక్కులు అందజేత


టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



మాక్లూర్ మండల గ్రామాల బీజేపీ బాధిత కార్యకర్తలకు, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్, బూతుస్తాయి సభ్యుల సహాయనిదినుండి బాదితులకు చెక్కులను అందజేశారు. చికిలి గ్రామస్తుడు కంఠం రాజేస్వర్ గుండెపోటుతో మరణించడమువలన మృతుని భార్య కంఠం లక్ష్మీకి లక్షరూపాయల చెక్కును అందజేశారు. అలాగె క్రిష్ణ నగర్ కు చెందిన దిదావత్ రమేష్ నాయక్ కు గుండె పోటు వచ్చి స్టంట్ వేయించుకొనటముతో ఆయనకు 40 వేల చెక్కును, అలాగే ముత్యపల్లి గ్రామ తోట హరీష్ కుమారునికి యాక్సిడెంట్ జరగడముతో 10 వేల చెక్కును అందజేశారు. కార్యక్రమములో ఎంపీ అరవింద్ తోపాటు మండల బీజేపీ అధ్యక్షులు రామవత్ సురేష్ నాయక్,జిల్లా కార్యదర్శి గంగోని సంతోష్. ఆర్మూర్ నియోజక వర్గం ఓబీసీ మోర్చా కన్వీనర్ వినోద్, తదితరులు పాల్గొన్నారు

# మేడిగడ్డపై పూర్తి వివరాలివ్వండి

(మొదటి పేజీ తరువాయి)..



ఐఏఎస్‌లకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించారు. రైతుబంధుపై సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారు. ఈ స్కీంలో వందల ఎకరాలు ఉన్న పెద్ద రైతులకూ అప్పనంగా సర్కారు ఖజానా నుంచి రైతు బంధు పేరుతో డబ్బు చెల్లించడాన్ని ఆయన వ్యతిరేకిస్తున్నట్టు సమాచారం. త్వరలో ఈ స్కీంలో భారీ మార్పులు జరుగుతాయని ప్రచారం జరుగుతున్నది. ఐదు లేదా పది ఎకరాల వరకు సీలింగ్ పెట్టి, ఆ రైతులకే రైతుబంధు అందించాలని యోచిస్తున్నట్టు తెలిసింది. రైతుబంధు పేరుతో దాదాపు రూ.9వేల కోట్లకు పైగా ప్రజాధనాన్ని వెచ్చిస్తున్నారు. దీన్ని బ్రేకప్ చేసి అదే సొమ్మును రైతు కూలీలు, కౌలు రైతులకు వర్తింపచేస్తే ఎలా ఉంటుందని చర్చలు జరుపుతున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలు పెంచినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం తరఫున సబ్సిడీ ప్రకటించి, ఆ భారం ప్రజలపై పడకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ఇప్పుడు కూడా కేంద్రప్రభుత్వ గ్యాస్ సిలిండర్ ధర రూ.1200కు పెరిగిన విషయం తెలిసిందే. దాన్ని రూ.500కే ఇస్తామని ఆరు గ్యారెంటీల్లో భాగంగా ప్రకటించారు. దానితో పాటు ఇతర గ్యారెంటీల అమలుకు నిధుల కేటాయింపు ఏ విధంగా చేయాలనేదానిపైనే ఆదివారం ఆర్బీఐ మాజీ గవర్నర్‌తో జరిగిన చర్చల్లో ప్రధానంగా ప్రస్తావన చేసినట్టు తెలిసింది. వందరోజుల పాలనపై తన ముద్ర ప్రత్యేకంగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి ధృఢంగా భావిస్తున్నారు. దానికోసం పాలనా కసరత్తును ముమ్మరం చేశారు.

### మేడిగడ్డపై పూర్తి వివరాలివ్వండి

కుంగిన మేడిగడ్డ ప్రాజెక్టుకు సంబంధించి పూర్తి వివరాలు అందించా లని నీటిపారుదల శాఖ అధికారులను ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఆదివారం తన నివాసంలో నీటిపారుదల శాఖ అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో ప్రస్తుత నీటిపారుదల రంగం స్థితి గతులపై అధికారులను అడిగి తెలుసుకు న్నారు. గత ప్రభుత్వ హయాంలో కొత్తగా నిర్మించిన ప్రాజెక్టుల ఖర్చులకు సంబంధించి పూర్తి వివరాలు అందించాల న్నారు. ఇతర రాష్ట్రాలతో జల వివాదాలకు సంబంధించి కృష్ణా ట్రిబ్యునల్ వద్ద వినిపించాల్సిన వాదనలు, భవిష్యత్‌లో ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో చర్చించారు. యాసంగి పంటలకు నీళ్లిచ్చేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. నీటి లభ్యత, ఇతర అంశాలపై పలు సూచనలు చేశారు. అంతర్రాష్ట్ర జలవివాదాలను త్వరగా పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో చర్చించిన అంశాలకు సంబంధించి వీలైనంత త్వరగా పూర్తి వివరాలను అందించాలని అధికారులను ఆదేశిం చారు. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఈఎన్సీ మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

# రంగనాయక సాగర్ లో నీటిని నింపండి

### ప్రభుత్వానికి మాజీమంత్రి హరీష్ వినతి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రంగనాయక సాగర్ రిజర్వాయర్‌లోకి మిడ్ మానేరు నుండి 1.50 టీ ఎం సి నీటిని పంప్ చేసి యాసంగి పంటకు సాగు నీటిని ఇవ్వాలని రాష్ట్ర మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి హరీష్ రావు లేఖ అందజేశారు. సిద్దిపేట జిల్లా రైతంగానికి యాసంగి పంటకు నీళ్లు అందిచాలని, అందుకు అవసరమగు నీటిని మిడ్ మానెర్ నుండి రంగనాయక సాగర్ కి నీటిని పంప్ చేయాలని కోరారు. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వంలో తెలంగాణకు అత్యంత ముఖ్యమైన నీటిపారుదల శాఖ మాత్యులుగా బాధ్యతలు చేపట్టిన ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే మనసారా శుభాకాంక్షలు తెలిపారు.

# భువనగిరి ఏరియా ఆసుపత్రి

(మొదటి పేజీ తరువాయి)..






పరిజ్ఞానం కలిగి ఏసి సౌకర్యం కలిగిన ఆపరేషన్ థియేటర్ నిర్మాణం చేయాలని మారుమూల ప్రాంతాల నుండి ఇచ్చిన పేద ప్రజలు భువనగిరి ఎమ్మెల్యే తో డిమాండ్ చేస్తున్నారు. అంతేగాక ప్రమాదాలలో గాయపడి చికిత్స కోసం ఆసుపత్రికి వస్తున్న అత్యవసర చికిత్సలు దించేందుకు ట్రామా కేర్ సెంటర్ లేకపోవటం,అన్ని రకాల ఆపరేషన్ చేసే ఆర్థోపెడిక్ డాక్టర్లు, న్యూరో సర్జన్లు, మత్తు డాక్టర్ లతో పాటు కంటి ఆపరేషన్లు చేసే సర్జన్లు లేకపోవడంతో ప్రతిరోగికి ప్రదమ చికిత్స చేసి హైదరాబాద్ లోని ప్రైవేట్ ఆసుపత్రులకు ప్రభుత్వ ఆసుపత్రులకు పంపడం పరిపాటిగా డ్యూటీ డాక్టర్లకు మారింది. అంతేగాక ఈ ఆస్పత్రిని 200 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేస్తున్నామని, జిల్లా కేంద్రంలో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన కొన్ని రోజులకే ప్రభుత్వం మారడంతో కొత్తగా ఎన్నికైన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి. భువనగిరిలో వైద్య కళాశాలను ఏర్పాటుకు ప్రయత్నిస్తారా లేదా వేచి చూడాల్సిందే. ఆస్పత్రిలో ప్రస్తుతం 12 మంది సివిల్ సర్జన్ డాక్టర్లతోపాటు, 24 గంటలు వైద్య సేవలు అందించే మత్తు డాక్టర్లను ప్రభుత్వం శాశ్వత ప్రాతిపదికన నియమించాల్సి ఉంటుంది, ముఖ్యంగా రోగులకు అత్యవసర చికిత్సలు అందించే డాక్టర్లులేక ప్రభుత్వం టెంపరరీ ప్రాతిపదికన జూనియర్ డాక్టర్లను నియమించడంతో మొక్కుబడి వైద్య సేవలు అందించి డ్యూటీ టైం కాగానే హైదరాబాద్ కు వెళ్ళిపోతున్నారని రోగులు ఆరోపిస్తున్నారు.

అంతేగాక ఆస్పత్రి సమీపన ప్రైవేట్ నర్సింగ్ హెూమ్ ల ఏర్పాటుకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అనుమ తించకూడదని నిబంధనలు ఉన్న. డి ఏంహెచ్ ఓ అట్టినర్సింగ్ హెూమ్ ఏర్పాటుకు కావలసిన నిబంధనలో ఉ ల్లంఘించ అనుమతుల కోసం దరఖాస్తు చేసుకున్న కేవలం ఎస్ ఎస్ సి విద్య అర్హతలతో డిప్లమా ఇన్ పెథాలజీ, విద్యార్హతలు కలిగి ఉన్న వ్యక్తులు వ్యాపార దృక్పథంతో ఏర్పాటు చేసే నర్సింగ్ హెూమ్ లలో డాక్టర్ల నియామకాలు లేకున్నా, కూత పెట్టు దూరంలో ఉన్న ప్రభుత్వ డాక్టర్లను పిలిపించుకొని వారు వైద్య సేవలతో పాటు ఆపరేషన్లు కూడా నిర్వహిస్తున్నప్పటికీ చర్యలు చేపట్టే ఉన్నత వైద్యాధికారులు లేకపోవడంతో ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ల ప్రైవేటు నర్సింగ్ హెూమ్ల డాక్టర్ల అన్న అనుమానం రోగులలో కలుపుతుంది.

అంతేగాక ప్రైవేట్ నర్సింగ్ హెూమ్ లు నిర్వహిస్తున్న ప్రైవేట్ వ్యక్తులను ఆస్పత్రి ఉన్నత అధికారులు వారి కనుసన్నల్లో అనుమతించడంతో వారు ఆసుపత్రిలో సూపరెంటెండెంట్, తోపాటు డాక్టర్లను మంచిగా చేసుకొని దవఖానకొచ్చిన రోగులను తమ నర్సింగ్ హెూమ్ లకు తరలించకపోతున్నారని అనేకమంది ఆరోపిస్తున్నారు. గతంలో ఒక ప్రైవేట్ వ్యక్తి అనుమతి లేని నర్సింగ్ హెూం ను నిర్వహించే వ్యక్తి ఆస్పత్రిలో సర్వం తానే అన్న భావనతో ఆపరేషన్ థియేటర్లలో కూడా వెళ్ళుతున్నాడన్న ఆరోపణలు రావ దానికి అప్పటి ఎమ్మెల్యే అతనిపై చర్యలు చేపట్టాలని ఆదేశించడం జరిగిన విషయం కూడా తెలిసిందే.

అయినప్పటికీ ప్రభుత్వ ఆసుపత్రి ఉన్నతాధికారులే ప్రవేట్ వ్యక్తుల ప్రమేయం ఎక్కువ అయిపోయిందని ఆరోపిస్తున్నారు. ఏమైనా ఏమైనా ఆసుపత్రిలో పనిచేస్తున్న డాక్టర్లు స్థానికంగా ఉంటూ రోగులకు వైద్య సేవలు అందించే లా చర్యలు చేపట్టాలని భువనగిరి ఎమ్మెల్యే కుమ్మం అనిల్ కుమార్ రెడ్డితో కోరుతున్నారు.

అంతేగాక ప్రస్తుతం డిగ్రీ ఏరియా ఆసుపత్రికి 200 పడక ఆసుపత్రిగా అప్లికేట్ చేసి అందులో అత్యధిక సౌకర్యాలు కలిగి ఉన్న సర్జికల్ ఆపరేషన్ థియేటర్ నో ఏర్పాటు చేస్తే ఇక్కడనే అన్ని రకాల ఆపరేషన్లో జరుగుతాయన్న భావన ప్రజల్లో కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. అంతేగాక ప్రమాదాల భారీ పడి వైద్య చికిత్స కోసం వస్తున్న రోగులకు చికిత్సలు అందించేందుకు ట్రామా కేర్ యూనిట్ ఏర్పాటుచేసి వైద్య సేవలు అందించాలని రోగులు కోరుతున్నారు. రోగులకు తగ్గట్టు డాక్టర్ల నియామకాల కోసం, డిప్యూటేషన్ లో ఉన్న డాక్టర్ల డిప్యూటేషన్లను రద్దు చేసేందుకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామర రాజనర్సింహకు వినతి పత్రాలను అందించిన ఉన్నామని మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జంగీర్ తెలిపారు. ఇప్పటికైనా భువనగిరి ఏరియా ఆసుపత్రి కలియున్న రిఫరల్ ఆసుపత్రికి బదులు వైద్య సేవలు అందించే ఆసుపత్రిగా పేరు తెచ్చుకున్న విధంగా ఆస్పత్రి ఉన్నత అధికారులు డాక్టర్లు విహరించాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# లిబియాలో జలసమాధి



(మొదటి పేజీ తరువాయి)..

బయలుదేరారు. లిబియా తీరానికి సమీపంలో పడవ బోల్తా పడినట్లు ఐక్యరాజ్యసమితికి చెందిన 'ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ మైగ్రేషన్ (ఐఒఎం) తెలిపింది. లిబియా పశ్చిమ తీరంలోని జువారా పట్టణ సమీపంలో బలమైన అలల తాకిడికి పడవ కొట్టుకుపోయినట్లు ఈ ప్రమాదం నుంచి బయటపడిన వారు వెల్లడించారు. ఇప్పుడు ప్రమాదం జరిగిన మధ్యధరా సముద్రంలోని ఈ మార్గంలో గతంలో కూడా పలు ప్రమాదాలు సంభవించాయి. మెరుగైన జీవితం కోసం చాలా మంది ఆఫ్రికా దేశాల నుంచి ఐరోపా దేశాలకు వలస వెళ్లేందుకు ఈ మార్గాన్నే ఆశ్రయిస్తున్నారు. యుద్ధాలు, పేదరికం నేపథ్యంలో పశ్చిమాసియా, ఆఫ్రికా దేశాల నుంచి ఏటా వేల మంది ఐరోపా దేశాలకు వలసపోతున్నారు. నియంత గఢాఫీ మరణానంతరం లిబియాలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ఆ భూభాగంపై ఎవరికీ సరైన నియంత్రణ లేకపోవటంతో యూరప్‌కు చేరుకో వాలనుకుంటున్న వారంతా లిబియా తీరం నుంచే బయల్దేరుతున్నారు.

### గడాఫీ మరణానంతరం కల్లోలంగా లిబియా

తమ చమురు అవసరాలు, లాభాల కోసం లిబియా అధ్యక్షుడు గడాఫీతో యుద్ధం చేసి, హత్య చేసిన తరువాత ఆ దేశం పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. మానవ అక్రమ రవాణాదారులకు కూడా లిబియాలోని కల్లోల పరిస్థితులు అనుకూలంగా మారాయి. ఆరు దేశాలతో సరిహద్దులు పంచుకుంటున్న లిబియాలోకి ఆఫ్రికా దేశాల నుంచి వలసదారులు పోటెత్తుతున్నారు. వీరందరినీ ప్రమాదకరమైన పడవల్లో కుక్కి తీరం దాటిస్తుంటారు. ఎవరైనా పట్టుబడి తిరిగి లిబియాకు వస్తే ప్రభుత్వ నిరాశ్రయ కేంద్రాల్లో ఉంచుతున్నారు. వారిని నిర్బంధ శ్రామికులుగా మారుస్తున్నారు. వారిపై అత్యాచారాలకు పాల్పడుతున్నారు. వారి నుంచి డబ్బును లాక్కుంటున్నారు.

# తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం..

# ముగ్గురు తెలంగాణ వాసులు మృతి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తమిళనాడులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు తెలంగాణ వాసులు మృతి చెందారు. అయ్యప్ప భక్తులతో వెళ్తున్న వాహనం అదుపుతప్పి డివైడర్‌ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు భక్తులు మృతి చెందారు. ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా, వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. బాధితులు ములుగు జిల్లా మంగపేట మండలం కమలాపూర్ గ్రామస్థులు. ఈనెల 14న ములుగు నుంచి బయలుదేరి శబరిమలలో అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు. శబరిమల నుంచి తిరుగు ప్రయాణంలో తమిళనాడులోని తేనీ జిల్లా దేవదానపట్టి బైపాస్‌రోడ్డుపై వీరు ప్రయాణిస్తున్న వాహనం డివైఢర్‌ను ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ఈ ఘటనతో కమలాపూర్‌పూర్‌లో విషాదఛాయలు అలముకున్నాయి.

# భారీ పేలుడు

(మొదటి పేజీ తరువాయి)..

రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే నిర్ణయించినట్టు ఉ పముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. నష్టాన్ని అంచనా వేస్తున్నామని, పేలుడుకు గల కారణాలపై దర్యాప్తు జరుపుతున్నామని జిల్లా పోలీసు సూపరింటెండెంట్ హర్ష్ పొద్దార్ తెలిపారు.

### లోపలికి వెళ్లనివ్వరు.. మా వాళ్లను చూడనివ్వరు

### మృతుల కుటుంబ సభ్యుల ఆందోళన

ఫ్యాక్టరీలోకి అనుమతించడం లేదని, ప్రాణాలు కోల్పోయిన తమ వారి సమాచారం కూడా ఇవ్వడం లేదంటూ మృతుల కుటుంబ సభ్యులు సంస్థ ఆవరణలో ఆదివారం ఆందోళన చేశారు. సోలార్ ఇండిస్ట్రీస్ ఇండియా లిమిటెడ్‌లో జరిగిన పేలుడులో సజీవ దహనమైన వారి మృతదేహాలను ఫ్యాక్టరీ ఆవరణలో ఉంచడంపై బంధువులు, స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఫ్యాక్టరీ ఆవరణలోకి అనుమతించాలని డిమాండ్ చేస్తూ బాధితుల కుటుంబ సభ్యులు, స్థానికులు యూనిట్ ప్రవేశ ద్వారం వద్ద బైటాయించారు. ప్రమాద వార్త తెలిసినవెంటనే ఫ్యాక్టట్రీ వద్దకు చేరుకున్నా.. తమను లోపలకు అనుమతించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 'నాకు ఏమీ వద్దు.. నా కుమార్తె మృతదేహాన్ని అప్పగించండి' అని మృతుల్లో ఒకరైన 22 ఏండ్ల ఆర్తి తండ్రి నీలకంఠరావు సహారే దీనంగా వేడుకోవడం అందర్నీ కలిచి వేసింది. గతంలో పక్షవాతానికి గురికావడంతో సహారే కాళ్లు చచ్చుబడిపోయాయి. ప్రమాద వార్త తెలిసిన వెంటనే సంఘటనా స్థలికి సహారే చేరుకున్నారు. ఆర్తి సంపాదనతోనే తమ కుటుంబం గడుస్తుందని, మాటలు రాని తల్లికి, చెల్లికి ఆర్తి అండగా ఉండేదని గుర్తు చేసుకుంటూ సహారే కన్నీరు పెట్టడం చూపరులను కంటతడిపెట్టించింది. ఇద్దరు పిల్లల తల్లి అయిన 32 ఏండ్ల రుమితా ఉయికి ఆదివారం ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. ఆమె తండ్రి దేవిదాస్ ఇరపాటి ఫ్యాక్టరీ వద్ద ఆందోళనలో ఉన్నారు. ప్రమాదం గురించి ఫ్యాక్టరీ నుంచి ఎలాంటి సమాచారం లేదని, ఇతరుల ద్వారా ప్రమాదం గురించి తెలుసుకుని ఇక్కడకు వచ్చినట్టు తెలిపారు. రుమితకు ఇద్దరు కుమారు ఉన్నారని, భర్త వ్యవసాయ కార్మికుడని చెప్పారు. ఆదివారం తమ ఇంటికి రావాల్సి ఉందని, అంతలోనే ప్రమాదంలో మరణించిందని గద్గద స్వరంతో చెప్పారు. 'రుమిత మృతదేహాన్ని మాకు ఎప్పుడు అప్పగిస్తారో తెలియదు' అని ఆవేదన వ్యక్తం చేశారు. మిగిలిన వారి కుటుంబ సభ్యులు, బంధువులు కూడా ఇదేవిధమైన ఆందోళన వ్యక్తం చేశారు.

# శీతాకాల విడిదికి

# నేడే హైదరాబాద్‌కు ముర్ము

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

శీతాకాల విడిదికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సోమవారం హైదరాబాద్‌కు చేరుకోనున్నారు. ప్రత్యేక విమానంలో ఆమె సోమవారం సాయంత్రం హకీంపేట్ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌కు చేరుకొని రోడ్డు మార్గం ద్వారా బొల్లారంలోని రాష్ట్రపతి నిలయానికి వెళ్తారు. అక్కడ త్రివిధ దళాల అధికారులు, రాష్ట్ర సీఎం, గవర్నర్, డీజీపీ, మేడ్చల్ ఇన్‌చార్జ్ కలెక్టర్‌లు రాష్ట్రపతికి స్వాగతం పలుకుతారు. ముర్ము రాష్ట్రంలో రాకపోకలు సాగించేందుకు 1ఈఎంఈ గ్రౌండ్‌లో ప్రత్యేక హెలీప్యాడ్ ఏర్పాటు చేశారు. ముర్ము షెడ్యూల్: 18వ తేదీ సాయంత్రం ముర్ము బొల్లారం రాష్ట్రపతి నిలయానికి చేరుకుంటారు. 19వ తేదీ మధ్యాహ్నం 12.50 గం.లకు బేగంపేట్ పబ్లిక్ స్కూల్‌లో నిర్వహించే కార్యక్రమంలో ఆమె పాల్గొంటారు. ప్రత్యేక హెలీప్యాడ్ ద్వారా 20వ తేదీ ఉదయం 10 గం.లకు భూదాన్ పోంచంపల్లికి చేరుకొని అక్కడి చేనేత కార్మికులతో సమావేశమవనున్నారు. అనంతరం తిరిగి రాష్ట్రపతి నిలయానికి వస్తారు. 21, 22 తేదీల్లో రాష్ట్రపతి నిలయంలో నిర్వహించే కార్యక్రమాలలో పాల్గొనడంతో పాటు వీఐపీలను కలుస్తారు. 23వ తేదీ ఉదయం 10.30 గంటలకు ముర్ము రాజస్థాన్‌లోని జైపూర్ బయలుదేరుతారు.